తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




గురువారం డిసెంబర్ 25 2025 | సంపుటి :03 | సంచిక :174 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో



- బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం
- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్

భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది.
శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. పేజి 2లో

## ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

- అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు
- ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..
- చంద్రబాబు, లోకేశ్ అభినందనల

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేజి 2లో

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త



- పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా
- నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి

గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పేజి 2లో

# మమ్మల్ని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టం:



- మంత్రి సంధ్యారాణి కుమారుడు, ఆమె పీఏ సతీశ్‌పై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని ఎస్పీ మాధవరెడ్డి స్పష్టం చేసిన నేపథ్యంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.
- తనను రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుటుంబంపై, వ్యక్తిగత సహాయకుడిపై తప్పుడు నిందలు వేశారని ఆమె మండిపడ్డారు.

2లో

# 'సృష్టి' కేసులో బెయిల్‌పై వచ్చి.. చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



హైదరాబాద్: చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. "గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. పేజి 2లో

# గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు

- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు



మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. పేజి 2లో

## జగన్ హయాంలో తిరుమల భ్రష్టు



2 లో

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం
కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



2 లో

## ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన



2 లో

# జగన్‌కు జ్వరం.. కార్యక్రమాలు రద్దు



వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పేజి 2లో

# కానిస్టేబుళ్లను మోసగించిన ఏఎస్సైపై కేసు



2 లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
గురువారం డిసెంబర్ 25 2025

## సర్పంచ్‌లకు సీఎం రేవంత్ శుభవార్త

మొదటిపేజీ తరువాయి

పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు.

గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

### రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ

### తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా

హైదరాబాద్,డిసెంబర్24: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

## శ్రీరామ విద్యానికేతన్ లో సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్

ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 24:



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్, ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సూర్యదేవర జ్యోతి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన కార్యక్రమాలు పేరెంట్స్ ని, టీచర్స్ ని ఆకర్షించాయి. వీటిలో ముఖ్యంగా గుండె పనితీరు, భూకంప కేంద్రం, అడవుల ఉపయోగాలు, మ్యాథ్స్, సైన్స్, రంగవల్లికలు చూపరులను ఆకర్షించాయి. 50 రకాల రుచులతో విద్యార్థులు తయారుచేసిన వివిధ వంటకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్స్, పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

మొదటి పేజీ తరువాయి

ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం

ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు

మొదటి పేజీ తరువాయి

ములుగు,డిసెంబర్24: ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా.ఈ సారిగా నూతనంగా నిర్మించిన గ్దదెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గ్దదెలను సమ్మక్క-సారలమ్మ గ్దదెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గ్దదెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

## జగన్ హయాంలో తిరుమల భ్రష్టు

మొదటి పేజీ తరువాయి

**కల్తీ నెయ్యి వ్యవహారాలు బయటపడుతున్నాయి**

**విలేకర్లతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

అమరావతి,డిసెంబర్24:జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్,డిసెంబర్24:గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## జగన్‌కు జ్వరం.. కార్యక్రమాలు రద్దు

మొదటి పేజీ తరువాయి



పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

## ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

మొదటి పేజీ తరువాయి

ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

మొదటి పేజీ తరువాయి

ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

## మమ్మల్ని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టం:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాజకీయంగా ఎదుర్కోలేకే.. తన కుటుంబం, వ్యక్తిగత సహాయకుడి(పీఏ)పై నింద మోపారని ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఎలాంటి తప్పు చేయకపోయినా తీవ్ర ఆరోపణలు చేశారని చెప్పారు. "వాస్తవాలు తెలుసుకోకుండా కొన్ని ఛానళ్లు నా కుటుంబాన్ని అభాసుపాల్జేశాయి. నెల రోజుల పాటు నన్ను ఎంతో బాధపెట్టారు. నన్ను, నా కుమారుడిని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టేది లేదు. ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులను కోరా" అని సంధ్యారాణి తెలిపారు.

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) సతీశ్, ఆమె కుమారుడిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం స్పష్టం చేశారు. వాట్సప్‌లో అసభ్యకర సమాచారం పంపినట్లు ఓ మహిళ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి నేడు మాట్లాడారు.

## 'సృష్టి' కేసులో బెయిల్‌పై వచ్చి.. చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది" అని డీసీపీ తెలిపారు.

## కానిస్టేబుళ్లను మోసగించిన ఏఎస్సైపై కేసు

మొదటి పేజీ తరువాయి

గాజువాక (విశాఖ): నగరంలోని గాజువాక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైపై కేసు నమోదైంది. 2023లో నలుగురు కానిస్టేబుళ్ల నుంచి అధిక వడ్డీ ఆశ చూపి రూ.15 లక్షల వరకు వసూలుచేసిన ఏఎస్సై మోతుపల్లి నర్సింహరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ పార్థసారథి తెలిపారు. సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2023 జూన్‌లో ట్రాఫిక్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తున్న నర్సింహరాజు సహచర కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, శేఖర్, త్రినాథ్, రవి, నానాజీల నుంచి రూ.15.30 లక్షలను అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్నాడు. రూ.లక్షకు రూ.10 వేలు చొప్పున రెండు నెలల పాటు వడ్డీ చెల్లించాడు. ఆ తర్వాత నుంచి తాను షేర్‌మార్కెట్‌లో క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్‌లో నష్టపోయానని తప్పించుకుంటూ వచ్చాడు. రోజులు గడిచిపోతున్నా తెలుగు వెలుగు జరగకపోవడంతో కానిస్టేబుల్ సన్యాసినాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ చేస్తున్నట్లు సీఐ పార్థసారథి తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :24**
జహీరాబాద్ లోనూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులను మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యుడు తన్నీరు హరీష్ రావు , జహీరాబాద్ శాసనసభ్యుడు కొనింటి మాణిక్ రావు,జిల్లా అధ్యక్షుడు,సంగారెడ్డి శాసనసభ్యుడు చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు. గెలుపు కోసం కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు

పోలీసు బలగాన్ని, అధికారాన్ని ఉపయోగించినా జహీరాబాద్ లో 52 సర్పంచులు గెలవడం గొప్ప విషయం.

కారు గుర్తు లేకుంటేనే ఇన్ని గెలిచాం, రేపు కారు గుర్తుంటే ఎన్ని గెలుస్తం.

కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తుకు వస్తరు, అందుకే రేవంత్ రెడ్డి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు.

బీఆర్ఎస్ ను మొలకెత్తనీయ అన్నడు రేవంత్ రెడ్డి, 4 వేల సర్పంచులు మొలకెత్తినరు





తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్

4 వేల పింఛన్ రాలేదు, మహిళలకు 2500 రాలేదు, తులం బంగారం రాలేదు,
కేసీఆర్ కిట్టు పోయింది, న్యూట్రీషన్ కిట్టు పోయింది, చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ బంద్ అయ్యింది.
జహీరాబాద్ లో కేసీఆర్ గారు కట్టించిన మైనార్టీ గురుకులం నుంచి 19 మంది డాక్టర్లు అయ్యారు.

ఆటో డ్రైవర్ బిడ్డ, రైతు బిడ్డ, పేదింటి బిడ్డ ఈరోజు డాక్టర్ చదువుతున్నరు.
ఎస్సీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఎంతో మంది డాక్టర్లు అయ్యారు, ఉన్నత హోదాలో ఉన్నరు.
రేవంత్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పిల్లలు కల్తీ ఆహారంతో ఆసుపత్రి పాలవుతున్నరు.

సంగమేశ్వర బంద్ పెట్టిండు రేవంత్ రెడ్డి.
మేము మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసినం,
2,3 వందల చెక్ డ్యాంలు కట్టించినం
భూగర్భ జలాలు పెంచినం. నీటి వసతి పెంచినం
కాళేశ్వరం నీళ్లు జహీరాబాద్ కు తేవాలని సంగమేశ్వర, బసవేశ్వర ప్రారంభించుకున్నం.
ప్రభుత్వం వచ్చాక రెండు ప్రాజెక్టులు ఆగిపోయాయి.
ఎందుకు ఆపారు, జిల్లా మంత్రి ఎందుకు రేవంత్ ను ప్రశ్నించడం లేదు?
ప్రభుత్వం మెడలు వంచుతం, ప్రాజెక్టు పనులు ముందుకు పోయేలా చేస్తం.
జహీరాబాద్ కు 50 పడకల మాతా శిశు ఆసుపత్రి సాంక్షన్ చేసిన, రెండేళ్లలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.
12 గంటలకు మించి వ్యవసాయానికి కరెంట్ ఇవ్వడం లేదు
కేసీఆర్ గారు 24 గంటల కరెంట్ ఇస్తే, రేవంత్ రెడ్డి 12 గంటలే ఇస్తున్నడు.
కాంగ్రెస్ ఆయా, బిజిలీ గయా
రెండేళ్లలో మన ప్రభుత్వం రాబోతున్నది.
జహీరాబాద్ మున్సిపాలిటీకి బిఆర్ఎస్ ప్రభుత్వం 50 కోట్లు కేటాయించింది.

రైల్వే బ్రిడ్జి కట్టింది బీఆర్ఎస్, బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేసింది బిఆర్ఎస్
రేవంత్ రెడ్డి వచ్చి రిబ్బన్ కట్ చేసి పోతడట
రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా జహీరాబాద్ కు ఇవ్వలేదు, పైగా కేసీఆర్ ఇచ్చిన 50 కోట్లు పట్టుకుపోయిండు.
రేవంత్ రెడ్డి ఫుట్ ఆడటంలో బిజీ ఉన్నడు, తెలంగాణ ప్రజలను నిన్ను ఫుట్ బాల్ ఆడుతరు రేవంత్ రెడ్డి.

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పైసలు ఉండవు, కానీ వంద కోట్లు పెట్టి ఫుట్ బాల్ ఆడుతడు గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టు అంటే పైసలు లేవు అంటడు.
జహీరాబాద్ లో మున్సిపల్ ఎన్నికలకు అందరం తయారు కావాలి ,మున్సిప్ ఎన్నికలో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేయాలని ఎల్లవేళల కార్యకర్తలకు అండగా ఉంటామని .
క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,న్యాల్కల్ మండల జెడ్పీటీసీ స్వప్న భాస్కర్,మాజి పట్టణ అధ్యక్షుడు మొహియుద్దీన్,యాకూబ్,మాజి కౌన్సిలర్ లు నామ రవికిరణ్,బండి మోహన్, అబ్దుల్లా,మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,మహిళా నాయకులు మంజుల ,సరస్వతి రెడ్డి,బి ఆర్ ఎస్వీ అధ్యక్షుడు రాకేష్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు,అనుబంధ సంస్థల అధ్యక్షుడు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# సగర సంగం భవన నిర్మాణానికి 10 లక్షల నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని జగద్గిరి గుట్ట సగర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను జగద్గిరి గుట్ట సగర సంఘం అసోసియేషన్ సభ్యులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జగద్గిరి గుట్ట సగర సంఘం అభివృద్ధి లో భాగంగా సగర సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు ఎస్డిఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము పది లక్షల రూపాయల ఎమ్మెల్యే ఫండ్ నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగినదని నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి



ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, చిన్న చిన్న సమావేశాలు, సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. జగద్గిరి గుట్ట సగర సంఘం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరిస్తానని గాంధీ తెలియచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు మరియు

జగద్గిరిగుట్ట సగర (ఉప్పర )సంఘం నూతన అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్ , మరియు ప్రధాన కార్యదర్శి భీమయ్యా సాగర్ మరియు కోశాధికారి వెంకట రమణ ,మరియు స్టీరింగ్ సభ్యులు రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, గంగాధర్, దయాసాగర్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బాల్ రాజు, కృష్ణ మురళి, చంద్రశేఖర్, వెంకటేష్, ఆంజనేయులు, మరియు చంద్రమోహన్, శివ సాగర్ సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలో తృతీయ స్థానం సాధించిన మాధురి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/ రాజమహేంద్రవరం):**
వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీష్ వ్యాసరచన పోటీలో అనపర్తి పాత వూరు కి చెందిన విద్యార్థిని కె మాధురి తృతీయ స్థానం సాధించింది. బుధవారం రాజమహేంద్రవరం విటి ఉన్నత పాఠశాలలో జరిగిన వినియోగదారుల దినోత్సవ వేడుక లో మాధురి, గైడ్ టీచర్ బంగారు నాయుడికి నగదు రెండు వేలు, ప్రశంసా పత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సుజాత, ఉపాధ్యాయ సిబ్బంది, సోషల్ అసిస్టెంట్ కి బంగారు నాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల జడ్జి ప్రసాద్, ఆర్డీవో కృష్ణ నాయక్, డీఈఓ కె వాసుదేవరావు,ఏఎస్ఓ పార్వతి, డిఎస్పీ బి విద్య, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు అనంత రామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ క్షలతోనే కోట్ పల్లి సర్పంచ్ భర్త పైన దాడి

- ఆరుగురు నిందితుల అరెస్ట్
- ధారూర్ సిఐ, రఘు రాములు.

**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24:**
రాజకీయంగా అడ్డు పడుతున్నాడని పాత కక్షలు, తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల ఓటమిని మనసులో పెట్టుకొని ఒక వ్యక్తిపై హత్యాప్రయత్నానికి పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి బుధవారం పరిగి జైలుకు రిమాండ్ కు తరలించినట్లు ధారూర్ సీఐ రఘురాములు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి గ్రామానికి చెందిన రుమల్ల సంగయ్య పై ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 10:40 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు పథకం ప్రకారం దాడికి పాల్పడ్డారు.






గతంలో ఉన్న గొడవలతో పాటు, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తాము ఓడిపోయామనే కక్షను పెంచుకున్న నిందితులు, సంగయ్యను ఎలాగైనా కొట్టాలనే ఉద్దేశంతో ఈ దాడికి ఒడిగట్టారు. తీవ్రంగా గాయపడిన సంగయ్య పరిస్థితిపై ఆయన భార్య బసమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. ఈ కేసులో ముమ్మర దర్యాప్తు జరిపి, నిందితులైన 1. మొహమ్మద్ షాకిర్, 2. ఆనేమ్ శివకుమార్, 3. మొహమ్మద్ అక్రమ్, 4. ఖురేషి అజ్మత్, 5. మొహమ్మద్ షాన్వాస్ 6. నక్కల బందయ్య లను అదుపులోకి తీసుకున్నారు. గత ఆరు Shifting సంఘటన కు సంభందించిన ఆధారాలు క్షేత్ర స్థాయిలో సేకరించిన ఆధారాలు, టెక్నాలజీ నీ ఉపయోగించి సాక్షాలు, దొరికాక రిమాండుకు తరలించి నట్లు సిఐ తెలిపారు.

# ఇంద్రాహిల్స్ స్నేహ మోడల్ స్కూల్ లోని సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలో స్నేహ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా



కార్పొరేటర్ మాట్లాడుతూ శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పాండెంట్ ఎం.రాజు, పి.ఎల్ ప్రసాద్, మల్లేష్, ఉపాధ్యాయులు, పిల్లలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసు బోధనలో శాంతికి సహనానికి చిహ్నాలు... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఏసు బోధనలు శాంతికి సహనానికి చిహ్నాలని యావత్ ప్రపంచ మానవాళి ఆచరించదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూసాపేట జనతా నగర్ లోని న్యూ అపోలిస్టిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి బస్ స్టాప్ లో నిర్వహించిన 16వ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా ఆయన తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, పాస్టర్ జర్జ్ హెర్బట్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రావు, మేకల మైఖేల్, యేసు రాజు, గొట్టిముక్కల వెంకట్, పొన్నం రజిత, యూత్ అధ్యక్షులు సలీం,డేవిడ్ అబ్బాస్ సంజయ్ నారాయణ డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 2025 వ జాతీయ ప్రఖ్యాత (Renowned) షూటర్‌గా కిషోర్ .

**,డిసెంబర్ 24, కుత్బుల్లాపూర్:**
యువతా వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ రైఫిల్ సంఘం 2025 సంవత్సరానికి గాను న్యూ ఢిల్లీలోని ప్రతిష్టాత్మక డాక్టర్ కర్ణీ సింగ్ షూటింగ్ రేంజ్‌లో 68వ జాతీయ పిస్తల్ షూటింగ్ పోటీలను డిసెంబర్ 11 నుండి జనవరి 4, 2026 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.
ఈ పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మద్దతు అందించింది. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా టాప్ షూటర్లు పాల్గొని, అసాధారణ ప్రతిభ మరియు ఉన్నత క్రీడాంగణ నీతిని ప్రదర్శిస్తూనరు. అందులోభాగంగా డిసెంబర్ 23న




ఉదయం 9:00 గంటలకు జరిగిన 10-మీటర్ల పిస్తూల్ ఈవెంట్ పోటీల్లో బురిగారి కిషోర్ అద్భుత ప్రదర్శన కనబర్చి 545/600 స్కోర్ సాధించాడు.
తెలంగాణా హెడ్ కోచ్ వరనాసి సందీప్ కుమార్
శిక్షణలో అద్భుతమైన నైపుణ్యం, క్రమశిక్షణ మరియు అంకితభావాన్ని ప్రదర్శించాడు. తన స్థిరమైన ప్రదర్శన ద్వారా, కిషోర్ "జాతీయ ప్రఖ్యాత షూటర్" (%National Renowned Shooter%) గా ఎదిగాడు, అధికారులు, తోటి అథ్లెట్లు మరియు షూటింగ్ క్రీడా ప్రియుల నుండి గుర్తింపు పొందాడు.
ఈ సాధన కిషోర్ షూటింగ్ కెరీర్‌లో ముఖ్య మైలురాయిగా మారింది. ఇది భారతీయ షూటింగ్ క్రీడలకు గర్వకారణం అని చెప్పవచ్చు. ఈ ప్రస్తుత తన విజయం భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలకు సూచికగా నిలిచింది.

# బి ఆర్ ఎస్ పార్టీ వ్యతిరేకతతోనే కాంగ్రెస్ పార్టీలో చేరికలు... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బి.ఆర్.ఎస్ పార్టీ వ్యతిరేకత కారణంగానే పలువురు కాంగ్రెస్ పార్టీలోకి వలసలుగా వస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు పండి రమేష్ పేర్కొన్నారు. వసంత నగర్ కాలనీకి చెందిన పలువురు బుధవారం బండి రమేష్ సమక్షంలో జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ



రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన భాను ప్రకాష్ ,మాకినేని ఏకనారాయణ గుప్తా, సత్యనారాయణ, అనిల్, వెంకట్, చంద్రశేఖర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

తెలుగు-వెలుగు

గురువారం డిసెంబర్ 25 2025

# సోషల్ వెలేర్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**– మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**గజ్వేల్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**
గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. వంటగది కెళ్ళి మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను పరిశీలించారు. అన్నం, టమాటా గుడ్డు, రసం వండినట్లుగా సిబ్బంది తెలపగా మెనూ ప్రకారం కూరలు వండాలని మీ ఇష్టానుసారం చేస్తే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. గురుకుల ప్రాంగణం లోపల, బయట మొత్తం కలియ తిరిగారు. తరగతి లోపల, వరండాలో విద్యార్థుల సామాగ్రి పక్కన ఎక్కడి చెత్త అక్కడే ఉన్నందున పారిశుద్య సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేసి ఇలా చెత్త మరియు శుభ్రంగా ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి కారకులు అవుతారని పని తీరును మార్చుకోవాలని లేని హెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులను మాట్లాడారు. మంచి క్రమశిక్షణ, అలవాట్లు అలవర్చుకోవాలని రోజు వ్యాయామం చెయ్యాలని చదువుతో పాటు ఆహారం బాగా తినాలని తెలిపారు. ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వ ృధా చేయకుండా చదవాలని తెలిపారు. విద్యార్థులను ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ పాటించట్లేదని మరియు గురుకులం లోపల శుభ్రంగా ఉంచనందుకు గాను ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారి కి ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం ప్రజ్ఞాపూర్ లో



గల తెలంగాణ అల్పసంక్యకుల బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకులం లో వాష్ బేసిన్ నుండి నీరు వరండాలో చేరకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులకు అల్పాహారం ను తనికి చేశారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ఆహార పదార్థాలు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. గురుకుల తరగతి గదులు, డార్మెటరీ, వరండాలో మొత్తం శుభ్రంగా ఉంచాలని సిబ్బంది నీ ఆదేశించారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణ అలవాట్లు తో విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని ఆదేశించారు.

# మియాపూర్‌లో "క్రియేటివ్ డిజిటల్స్" ఫ్లెక్స్ స్టుడియో ఘన ప్రారంభం

**– అలాగే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**
మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రియేటివ్ డిజిటల్స్" ఫ్లెక్స్ స్టుడియోను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టుడియో నిర్వాహకులు రవి కుమార్ గౌడ్ మరియు హరి క ృష? కు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఇలాంటి డిజిటల్ ఫ్లెక్స్ స్టుడియోలు స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా ప్రాంత అభివ ృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, ఓం ప్రకాష్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, బండారు మోహన్ ముదిరాజ్, రాచమల్ల క ృష? పటేల్, రామచందర్ గౌడ్, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్, పల్లె మురళి, ఆసిఫ్, రవీందర్ రెడ్డి, శిరీష సత్తూర్, సునీల్, గిరి, పట్వారి శశిధర్, తిరుపతి, సత్య రెడ్డి, క ృష? గౌడ్, నరేందర్, బాలక ృష?, గిరి బాబు, రవీందర్ ముదిరాజ్, విజయ్, శివ, మస్తాన్ రెడ్డి, గురువులు, వంశీ, రత్నాచారి, వినోద్, గోపీ, వాసు, నాని తదితరులు భారీగా





పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా, మియాపూర్ జనప్రియలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి గౌరవనీయులైన సురేష్ స్వామి మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారు. భక్తజనుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, వినోద్, కామినేని వాసు, గోపీ తదితరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# జీవో 252 సవరణకు పట్టుపడుతున్న జర్నలిస్టు సంఘాలు

**– ఐక్య కార్యాచరణకు రంగం సిద్ధం..**
**– 27న రౌండ్ టేబుల్ సమావేశం**
**– జర్నలిస్టు సంఘాల అత్యవసర భేటీలో కీలక నిరయాలు..**



**హైదరాబాద్, డిసెంబర్ 24,(తెలుగు వెలుగు న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ రూల్స్ ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 పై పలు జర్నలిస్టు సంఘాలు బుధవారం హైదరాబాద్ లో అత్యవసర సమావేశమయ్యాయి. అటు జర్నలిస్టులకు,ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించి, తప్పుల తడకగా ఉన్న 252 జీవో సవరణకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆ సంఘాలు నిర?యించాయి. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏడబ్ల్యూజేఏ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్) ప్రతినిధులు మామిడి సోమయ్య, కే.కోటేశ్వర రావు,పులిపలుపుల ఆనందం,అనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర?యాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 27న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, అందులో అన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను కలుపుకొని ముందుకు సాగాలని నిర?యించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇక నుంచి రెండు రకాలైన కార్డులిస్తామని నిర?యం తీసుకోని జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తోందని, ఈ అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డుల వల్ల వనగూరే ప్రయోజనాలను స్పష్టంగా పేర్కొనలేదని వారు తెలిపారు. అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా మాత్రమే ఉపయోగపడుతుందని, అయితే డెస్క్ జర్నలిస్టులు మీడియా కార్డును కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే వాడుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొనటం ఏమిటని, ఈ నిబంధన సరికాదని అన్నారు. తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ కార్డులివ్వనున్నారు. అది కూడా వెబ్సైట్లకు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ కార్డులకు భారీగా కోతపడుతుందని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్డు పోతే డూప్లికేట్ కార్డు తీసుకోవడానికి రూ.250 ఫీజు విధించారు. పైగా కార్డు కోల్పోతే పోలీసు ఎఫ్ఐఆర్ తప్పనిసరి చేయటం కూడా సరికాదని వారు పేర్కొన్నారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేది. ఇప్పుడు అది రద్దు చేశారని, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులిస్తారని, దీనిపై ప్రభుత్వంతో చర్చించాలని వారు తెలిపారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో... అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు, సర్పంచ్ లకు, పార్టీ కార్యకర్తలకు ఇచ్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని వారు కోరారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని వారు కోరారు. ఈ నెల 27 తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు జర్నలిస్టు సంఘాలు పాల్గొంటాయని,ఇందులో జీవో 252పై చర్చించి కార్యాచరణను రూపొందిస్తామని, అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.

# ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు గ్యాస్ స్టవ్ పంపిణీ...

**– సర్పంచి చీర్ల అనూష భాస్కర్**

**మనోహరబాద్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్**
భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మహిళలకు ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ స్టవ్ సిలిండర్లను మండల కేంద్రంలోని మహిళ లబ్ధిదారులకు బుధవారం నాడు సర్పంచి చీర్ల అనూష భాస్కర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టేక్మాల్ వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్లు శ్రీశైలం యాదవ్ బండి భూపాల్ అలాగే బిజెపి నాయకులు అజయ్ కుమార్ సింగం శ్రీకాంత్ నాగరాజుగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు



# ఒక లక్ష 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేత....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ కి చెందిన తునిమిళ్ళ నాగరాజ్ కి 1,50,000 రూపాయల చెక్కు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,50,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కును బండి రమేష్ చేతులమీదుగా బుధవారం రోజున కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, కృష్ణ, రాము, రాజ్ కుమార్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని బుధవారం సందర్శించి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ తీర్థప్రసాదాలను స్వీకరించి కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షత కోసం భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావుని టీటీడీ పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. శ్రీవారి ఆశీస్సులతో దేశం, రాష్ట్రం కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

# సిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు.





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :24**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని రేచింతల్ సిద్ధివినాయక స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజి మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు,జహీరాబాద్ శాసనసభ్యుడు కొనింటి మాణిక్ రావు జిల్లా అధ్యక్షుడు, సంగారెడ్డి శాసనసభ్యుడు,చింత ప్రభాకర్,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గారు.

# మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో సిసి రోడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.**

**కాప్రా, డిసెంబర్ 24,( తెలుగు వెలుగు న్యూస్):**
మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 1,70,0000/- లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల అభివ ృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం అభివ ృద్ధికి పూర్తీ స్థాయిలో క ృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా క ృషి చేస్తామని డివిజన్ అభివ ృద్ధి విషయంలో ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**అభివ ృద్ధి పనుల వివరాలు:**
1.రాజీవ్ నగర్ కాలనీ చర్చి గల్లీ గడ్డమీద, 2.కైలాసగిరి 30 ఫీట్ రోడ్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర, 3.హెచ్ బీ కాలనీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, వార్డు కార్యాలయం వెనకాల 4.క ృషా?నగర్ రోడ్ నెంబర్ 5 కె, 5.క ృషా?నగర్ రోడ్ నెంబర్-3, 6.న్యూ నరసింహ నగర్ వాగ్దేవి స్కూల్ దగ్గర, 7.ఓల్డ్ మీర్పేట్ రామక ృష? స్కూల్ ఎదురు గల్లీలో, 8.నరసింహనగర్ ఎనుముల మహేష్ గల్లీ.,9.ఓల్డ్ మీర్పేట్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం. ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మోర మల్లారెడ్డి, దేవిరాజ్, అంజయ్య గౌడ్, శివరాం ప్రసాద్, పంగ యాకుబ్, బాలనరసింహ, యాదగిరి, ఎల్లయ్య, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, భానురి రాకేష్, ఐలవేణి రాజు, శ్యామ్ పాత్రో, సాయి, నిఖిల్, చారి, బాలయ్య గౌడ్, నరహరి, కుమార్, ప్రసాద్, సాయి కుమార్, నవీన్ గౌడ్, పూస రమేష్, కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, గజ్జెల శ్రీనివాస్, రమేష్ రాథోడ్, సంతోష్, నవీన్, రాందాస్ నాయక్, అరుణ్, అజయ్, అశోక్, జాన్, పోశెట్టి, ప్రవీణ్, బషీర్, మోహన్, విజయ్, రామక ృష?, ప్రభాకర్, స్వామి, మహేష్, మురళీధర్, ఎల్లప్ప, గోవింద రెడ్డి, సూర్య ప్రకాష్, లింగం, జైపాల్, సామ్ సన్, అజయ్, కిరణ్, భాగ్యమ్మ, జ్యోతి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థకు అంతం రైతు కూలీకి నేరుగా తెలుగు





**- బండారు దత్తాత్రేయ హర్యానా మాజీ గవర్నర్**
**- నాయకులుగా ఎదగాలంటే డబ్బులు కాదు**
**- ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోండి**
**- ఐక్యతతో హక్కులు సాధించుకుందాం**
**- బింగి స్వామి కురుమ సిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

**గజ్వేల్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కురుమ రిజర్వేషన్ రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి ఆధ్వర్యంలో కురుమ సంఘ నాయకులు, ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాన్ని కురుమ రిజర్వేషన్ సమితి ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్, సీనియర్ బీజేపీ నాయకులు బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నుంచి నూతనంగా ఎన్నికైన 55 మంది సర్పంచులకు హ ృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జాతీయవాద భావజాలం తెలంగాణ రాష్ట్రంలో గ్రామగ్రామాన విస్తరిస్తోందని అన్నారు. జాతీయవాదమే దేశానికి అతిపెద్ద బలమైన శక్తి అని స్పష్టం చేశారు. పార్లమెంటులో తీసుకొచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టం రైతులు, రైతు కూలీలకు గణనీయమైన లాభాలు చేకూర్చేలా ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కాలంలో దళారీ వ్యవస్థకు ప్రాధాన్యత ఇచ్చి రైతులను నగదు పంపిణీతో మభ్యపెట్టారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలో రైతులకు, రైతు కూలీలకు అందాల్సిన ఆర్థిక సహాయం నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాల్లోకే జమ అవుతుందని స్పష్టం చేశారు. ఈ కొత్త చట్టంలో దళారీ వ్యవస్థకు, అవినీతికి ఎలాంటి చోటు లేదని ఖరాఖండీగా చెప్పారు. నాయకుడు కావాలంటే డబ్బు అవసరం లేదని, ప్రేమ ఆప్యాయతతో ప్రజలతో మమేకమై కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటే అదే నిజమైన నాయకత్వానికి ప్రమాణమని సూచించారు. రైతు వేరు కాదు, రైతు కూలీ వేరు కాదు, ఇద్దరూ ఒకే కుటుంబం అన్న భావనతోనే కేంద్ర ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందని తెలిపారు. దేశభక్తి భావనతో యువత పెద్ద సంఖ్యలో బీజేపీ పార్టీలోకి వస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, కురుమ కులంలో పుట్టి జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ గవర్నర్ స్థాయి వరకు ఎదిగిన బండారు దత్తాత్రేయ అడుగుజాడల్లోనే నేడు కురుమలు నడుస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో వెనుకబాటుతనం ఎదుర్కొన్న కురుమ సమాజం నుంచి ఇప్పుడు యువతతో పాటు అనేక మంది నాయకులు రాజకీయాల్లోకి ముందుకు రావడం ఆనందకర పరిణామమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, కప్పర ప్రసాదరావు, ఎల్లు రామ్ రెడ్డి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులతో పాటు కొత్తపల్లి నూతన సర్పంచ్ శ్యామల మల్లేశం కురుమ, ఉప సర్పంచ్ కొమురయ్య కురుమ, వార్డు సభ్యులు సురేష్, కుమార్ కురుమ, పుల్ల బీరయ్య, పులి బాలచంద్రం, మాజీ సర్పంచులు ఐలయ్య, రాములు, బొమ్మ బాలయ్య, సంగేపు అనిల్, గుంటి రాజు తదితర కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ, నవజీవన్

**చేర్యాల డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**
శాంతి, ప్రేమ, సేవా గుణానికి ఏసుక్రీస్తు ప్రతీక అని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ అన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందరరేగా క్రైస్తవ సోదర సోదరి మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా అన్నమ్మ నవజీవన్ మాట్లాడుతూ యేసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గము మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరి యాలని, ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయము చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ, నవజీవన్ అన్నారు.



# నూతన సర్పంచుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**దంతాలపల్లి, డిసెంబర్ 24 ( తెలుగు వెలుగు న్యూస్ ):**




దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల మరియు గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల రెండో విడత పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో, పూర్తిగా చీరలు పంపిణీ చేయ లేకపోవడం వలన నిబంధనలకు అనుగుణంగా నిలిచిపోగా ఇప్పుడు రెండో విడత పారదర్శకంగా చీరల పంపిణీ చేపట్టారు. ఈ సందరరేగా నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు మాట్లాడుతూ, మహిళల గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు నిజంగా మహిళలకు ఒక వరమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం సందరరేగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాలు అభివ ృద్ధి చెందితేనే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుంది : ఎమ్మెల్యే జారే

**తెలుగు వెలుగు న్యూస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం అభివ ృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాలు ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రబిందువులుగా ఉండాలన్నారు. కమ్యూనిటీ భవనాలు గ్రామస్తుల సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి ద్వారానే రాష్ట్ర అభివ ృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివ ృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని ప్రతి గ్రామంలో అవసరమైన ప్రభుత్వ భవనాలు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షానే నిలుస్తుంది : ఎమ్మెల్యే జారే



**తెలుగు వెలుగు న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సీతారామ ప్రాజెక్టు కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని త్వరలో సాగునీటి సమస్య ఉండదన్నారు. సమ ృద్ధిగా నీరు అందించి వ్యవసాయ రంగాన్ని మరింత అభివ ృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అనంతరం బెండాలపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాల అభివ ృద్ధి మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం...

**మనోహరబాద్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్**



నూతనంగా సుమారు 25 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు పనులను బుధవారం నాడు నూతన,గత పాలకవర్గ సభ్యులు కలసి ప్రారంభించారు. మనోహరబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో గత పాలకవర్గం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఆమోదం తెలిపి ఎన్నికల కోడ్ పడడంతో పనులు నిలిచిపోగా నూతన పలకవరం ఏర్పడగానే వారి ఆధ్వర్యంలో సర్పంచ్ రాజనర్సింహ ఉప సర్పంచ్ రామ్ రెడ్డి మాజీ సర్పంచి ప్రభావతి పెంటయ్య కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సబ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
గురువారం డిసెంబర్ 25 2025

# కుకునూరు పల్లి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులుగా ఆకుల భద్రప్ప

**సర్పంచ్ల ఫోరం కార్యవర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జ్ ప్రతాపరెడ్డి**

**గజ్వేల్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**



గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన కుకునూరుపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుకునూరుపల్లి మండలంలోని సర్పంచులు అందరీ ఆమోదంతో కుకునూరు పల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఆకుల భద్రప్పను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కుకునూరు పల్లి మండలం సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లం కనకవ్వ ఐలయ్య, కన్యమైన సంపత్.

- ప్రధాన కార్యదర్శి బూడిద రమేష్ గౌడ్.
- కార్యదర్శి దమ్మక్కపల్లి కరుణాకర్.
- క్యాషియర్ బురుగు మధుమోహన్.
- కార్యదర్శి తూం శ్రీకాంత్.
- సలహాదారులు సోమీ రేణుక భగవంతు.
- ప్రచార కార్యదర్శి సున్నం సుదర్శన్.

కార్యవర్గ సభ్యులుగా రెడ్డమైన రాధిక, బచ్చలి శ్రీలత మహిపాల్, పిట్ల మంజుల రాములు దబ్బట భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కుకునూరుపల్లి మండలం సర్పంచ్ల ఫోరం మరియు కార్యవర్గానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి కుక్కునూరుపల్లి మండల సర్పంచులందరూ గ్రామాల అభివ ృద్ధిలో ముందు వరుసలో ఉండాలని గ్రామానికి ఆదర్శంగా ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుతూ గ్రామాల అభివ ృద్ధిలో పోటీ పడుతూ అభివ ృద్ధి చేయాలని ఆదర్శ గ్రామాలుగా గ్రామాలను తయారు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోలా సద్గుణ రవి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు,మాజీ సర్పంచ్ కనకయ్య,కోల శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్లు నాయకులు అహ్మద్, గణేష్,స్వామి కరా?కర్, చరణ్ తదితరులున్నారు.

# రాచకట్ట శిఖం భూములు కబ్జా

- ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసే కుట్ర
- బిజెవైఎం ఉపాధ్యక్షులు పనగంటి కరుణాకర్ రెడ్డి

**జగదేవపూర్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**



జగదేవపూర్ మండల పరిధి లో తిగుల్ గ్రామంలోని రాచకట్ట చెరువు శిఖం భూమి 300 ఎకరాల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. నీటిమట్టం తగ్గిపోవడంతో అదే రాచకట్ట చెరువులో మోటార్లు ఏర్పాటు చేసి అదే భూమిలో అక్రమంగా నీటిని వ్యవసాయానికి తరలిస్తూ పంటలు సాగు చేయడం జరుగుతుంది. దీనివల్ల చెరువు పై ఆధారపడి జీవిస్తున్న చిన్న, సన్నకారు రైతులకు ఆవులు, బర్రెలు, ఎడ్లు, మేకలు, గొర్రెలు త్రాగునీటికి, మేతకు తీవ్ర సమస్యలుగా మారాయి. పశువులకు అవసరాలకు ఉపయోగపడేలా రాచకట్ట చెరువును సంరక్షించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరడమైనది. ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో అందరికీ ఉపయోగపడేలా ఉండాలి కానీ కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి తీసుకొని వాళ్ల ఇష్టానుసారంగా సాగుకు ఉపయోగిస్తున్నారు. తక్షణమే వారికి సంబంధిత అధికారుల నుంచి నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోగలరు. అలాగే మహాసముద్రం, పటేల్ చెరువు సంబంధించిన జాగలు కూడా ఇలాగే రైతులు వ్యవసాయానికి వాడుకోవడం కబ్జాకు గురి కావడం జరుగుతుంది. మూగజీవాలకు నీటిని, మేత సమస్యలను తీర్చడానికి ఈ భూముల వద్దకే వస్తాయి కాబట్టి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా జగదేవపూర్ మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు పనకంటి కరుణాకర్ రెడ్డి సంబంధిత అధికారులను కోరడమైనది.

# అంతా అధికార పార్టీ కనుసన్నల్లోనే నూతన పాలకవర్గాన్ని లెక్కచేయని : గ్రామ కార్యదర్శి

**తెలుగు వెలుగు న్యూస్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడి గుండ్ల గ్రామం ప్రమాణ స్వీకారం చేసి నూతన పాలకవర్గాలు ఏర్పడి రెండు రోజులు కూడా గడవకుండానే గ్రామ ప్రథమ పౌరుడుకి పాలకవర్గానికి అవమానం జరిగిందని కావడిగుండ్ల గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లకు కనీస సమాచారం ఇవ్వకుండానే గ్రామ కార్యదర్శి అధికార పార్టీ నాయకులను వెంటవేసుకొని ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల పేరుతో ఫోటోలకు ఫోజులిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అవమానపరిచారని కావడిగుండ్ల గ్రామ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన తరువాత ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీల పాలన నడిచిందని ఆ క్రమంలో ఇందిరమ్మ కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకులతో కమిటీలు వేసి తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించినా చెల్లుబాటు అయిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి పంచాయతీ పాలకవర్గాలను ఏర్పాటు చేసినప్పటికీ పాలకవర్గాలు లేని సమయంలో వ్యవహరించిన తీరునే గ్రామ కార్యదర్శి వ్యవహరించడం పట్ల కావడిగుండ్ల గ్రామ ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఏర్పడిన తర్వాత గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ కు తెలియకుండా ఏ చిన్న వ్యవహారం కూడా నిర్వహించే వీలులేదని పంచాయతీరాజ్ చట్టంలో చాలా స్పష్టంగా ఉందని కానీ పాలకవర్గాలు ఏర్పడిన తర్వాత కూడా అధికార పార్టీ నాయకులే హవా చేయాలనుకోవడం చాలా దారుణమైనటువంటి చర్య అని కావడిగుండ్ల గ్రామంలో గ్రామ కార్యదర్శి ఇంకా అధికార పార్టీ నాయకుల కనుసనల్లోనే పనిచేస్తున్నట్లు అనిపిస్తుందని ఎన్నికలు జరిగి పాలకవర్గం ఏర్పాటయింది అనే విషయం మర్చిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు గ్రామపంచాయతీ పాలకవర్గాలను గౌరవించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో, జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీ పాలకవర్గం తెలియజేసింది. గ్రామ కార్యదర్శి మోతిలాల్ వివరణ ఈ విషయమై గ్రామ కార్యదర్శి లావుడియా మోతిలాల్ ను వివరణ కోరగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జూపల్లి రమేష్ అనే నాయకుడు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ఇంకా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం నుండే వస్తున్నాయి కాబట్టి కాంగ్రెస్ పార్టీ వారితోనే అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారని అందుకే వారితో ఇందిరమ్మ ఇళ్ల వద్ద ఇళ్ల బిల్లులు మంజూరు సంబంధించిన ఫోటోలు దిగామని ఎంపీడీవో కూడా ఈ విధంగానే చెప్పారని అందుకే కాంగ్రెస్ పార్టీ వారితోనే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. నూతన సర్పంచ్ కు కూడా సమాచారం ఇచ్చామని వారు అందుబాటులో లేరని తెలిపారు. ఇదేమి చోద్యం అంటున్న ప్రజలు మండలంలోని అనేక గ్రామాల్లో అధికార పార్టీ కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ, ఇంకా అనేక పార్టీలు ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ వార్డు మెంబర్లుగా పట్టు సాధించారని ఎక్కడైతే అధికార కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందో అక్కడ గ్రామ కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశా నిర్దేశం చేయడం విడ్డూరంగా ఉందని ఆయా గ్రామాలలో అధికార పార్టీ కాంగ్రెస్ ను కాదని ప్రజలు గెలిపించుకున్న వారిని ఈ విధంగా అవమానించటం సరైనది కాదని గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచే ప్రథమ పౌరుడు అనే రాజ్యాంగ సూత్రాలని విస్మరించటం ఎంతవరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు, కలెక్టర్ ద ృష్టిసారించి అధికార పార్టీ నాయకుల చెప్పు చేతల్లో ఉండే గ్రామ కార్యదర్శులపై తగు చర్యలు తీసుకొని ప్రజల తీర్పును గౌరవించాలని, గ్రామపంచాయతీ పాలకవర్గాలకే పెద్దపీట వేయాలని కావడిగుండ్ల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భారీగా గంజాయిని పట్టుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు

**తెలుగు వెలుగు న్యూస్**




దమ్మపేట మండలం అచ్యుతాపురం సరిహద్దుల్లో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. పోలీసుల కళ్లు గప్పి కంటైనర్ లారీలో అత్యంత సాంకేతికంగా ఏర్పాటు చేసిన సీక్రెట్ అర ద్వారా సాగిస్తున్న మత్తు పదార్థాల రవాణాను ను తెలంగాణ ఈగిల్ ఫోర్స్ పసిగట్టి చిత్తు చేసింది. బుధవారం ఉదయం దమ్మపేట మండలం అచ్చుతాపురం క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో సుమారు రూ. 1.52 కోట్ల విలువైన 304 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి అబ్దుల్ రెహమాన్ దమ్మపేట పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారంతో బుధవారం ఉదయం10 గంటల ప్రాంతంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి బ ృందం, ఈగిల్ టీమ్ సంయుక్తంగా నిఘా పెట్టారు. రాజమండ్రి నుంచి సత్తుపల్లి వైపు వెళ్తున్న టాటా గూడ్స్ కంటైనర్ (టీఎన్ 73 ఏడీ 9515)ను ఆపి క్షుణ?ంగా పరిశీలన చేయగా లారీ బాడీ అడుగు భాగంలో ప్రత్యేకంగా వెల్డింగ్ చేయించిన సీక్రెట్ అర బయటపడింది. అందులో 152 ప్యాకెట్లలో నిల్వ చేసిన గంజాయిని పోలీసులు గుర్తించారు. వీటికి రక్షణగా ముందు వెళ్తున్న ఎర్టిగా కారు యంహెచ్ 14 ఈసి 5834ను కూడా స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ఈ కారుకు నకిలీ ఆంధ్రప్రదేశ్ నంబర్ ప్లేట్ ఏపీ 14 ఈసీ 5834 తగిలించడం గమనార్హం. ఒరిస్సాలోని చిత్రకొండ సమీప బానందులికి చెందిన సాధు గురుజి వద్ద ఈ సరుకును సేకరించి, చెన్నైలోని ప్రధాన స్మగ్లర్ విక్రమ్‌కు చేరవేసే క్రమంలో పోలీసులకు చిక్కారు పట్టుబడిన వారిలో వంతల ఏమలయ్య (ఆంధ్రప్రదేశ్) తో పాటు తమిళనాడుకు చెందిన విద్యార్థులు అర్జున్, షణ్ముగం, దేవాకర్ ఉన్నారు. కాగా ప్రధాన నిందితులు విక్రమ్, సాధు గురుజి సహా వాహన యజమానులు పరారీలో ఉన్నారు. అరెస్టయిన నలుగురు నిందితులను ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసిన పోలీసులు వారిని బుధవారం సాయంత్రం జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని చాకచక్యంగా వ్యవహరించిన అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు మరియు ఈగిల్ టీమ్ సభ్యులను ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు. 304 కిలోలు గంజాయి విలువ రూ. 1.52 కోట్లు కంటైనర్, ఎర్టిగా కారు, 5 ఫోన్లు, రూ. 4,500 నగదును సీజ్ చేశారు. 4 గురు నిందితులు అరెస్ట్ చేయగా 4 గురు పరారీ ఉన్నారని పోలీసులు తెలియజేశారు.

# హమాలి కార్మికులకు వెలేర్ రోడ్డు ఏర్పాటు చేయాలి

**- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**

**జగదేవపూర్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**

సరుకు రవాణాలో కీలకంగా పనిచేస్తున్న హమాలీ కార్మికులకు వెలేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సమగ్ర భీమా చట్టం అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. జగదేవ్పూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరుకుల ఉత్పత్తి నుండి వినియోగదారుల వద్దకు చేరేవరకు రవాణాలో హమాలి కార్మికులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని అన్నారు. హమాలి కార్మికులు సరుకులను లోడ్ చేయడం దించడం ఫలితంగా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు. మండలంలో హమాలి పని చేయడం వల్ల గ్రామాల్లో వడ్లు మొక్కజొన్న పత్తి లారీలు ట్రాక్టర్లు నింపడంతో ఊపిరితిత్తులు మరియు వెన్నుముక సంబంధించిన జబ్బులు వస్తున్నాయని అన్నారు. తొందరగా వ ృద్ధాప్యం లోకి చేరడం జరుగుతుందని అన్నారు. లోడింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడిన కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సహకారం లేదని ప్రభుత్వం ప్రత్యేక బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాసంపల్లి కనకయ్య, యాదయ్య, నరేష్ నవీన్ కిష్టయ్య బాలరాజు శ్రీకాంత్ గణేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మ ృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



- కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ ముచ్చపతి బాలయ్య
- ఉప సర్పంచ్ మామిండ్ల కిషన్ యాదవ్

**జగదేవపూర్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**జగదేవపూర్ మండలం లోని మునిగడప గ్రామంలో తుప్ప రాజవ్వ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముచ్చపతి బాలయ్య,ఉప సర్పంచ్ మామిండ్ల కిషన్ లు కలిసి మ ృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 /- రూపాయలు ఆర్థిక సహాయము అందించారు. వారితో మునిగడప కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరాటి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచేద్దుల ప్రసాద్, లింగప్ప, బాలకిషన్, నర్ర స్వామి, మచ్చేందర్, సాకలి శీను, వడ్ల యాదగిరి, కురాడపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రం- చికిత్స విధానం- ప్రాణానికే సంకటం

**డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలకు విలువ ఇవ్వకుండా, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే చికిత్సవిధానం, డాక్టర్లపట్ల ఏమరపాటు వహించినా, ప్రాణాలకేముప్పు వాటిల్లడం అంటే ఇదేనేమో! చేర్యాల పట్టణ కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేసిన ప్రాథమిక చికిత్స కాస్త వికటించి గ్యాంగ్రెయిన్ ఇసౌక్షన్ వరకు విషమించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నవంబర్ మాసంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు పాఠశాలకు వెళ్తున్న క్రమంలో స్కూటీ పై నుండి జారి పడడం జరిగింది విషయం.తెలుసుకున్న ఉపాధ్యాయులు హుటాహుటిన ప్రభుత్వ దావఖానకు తీసుకెళ్లగా ఆ సమయంలో అందుబాటులో ఉన్న మెడికల్ సూపరింటెండెడ్ వచ్చి చూసి, కుట్లు



వేయమని అటెండర్ కి చెప్పి పది రోజులలో తగ్గుతుందని చెప్పి వెళ్లిపోయారు. ఆ క్రమంలో అటెండర్ ఎనస్తీషియ ఇచ్చి, కుట్లు వేసి ఒక టి.టి మరియు పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ వేసి నాలుగు రోజుల వరకు టాబ్లెట్స్ ఇచ్చి పంపివేశారు. నెమ్మది నెమ్మదిగా మూడు రోజుల తర్వాత నుండి పేషెంట్ కాలులో క్రమంగా గ్యాంగ్రేయిన్ ఇసౌక్షన్ ప్రారంభం కావడంతో అప్రమత్తమై వెంటనే పట్టణంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడి వైద్యులు వ్యాధితీవ్రతను గుర్తించి, నిర్లక్ష్యంగా చేసిన ప్రథమ చికిత్స పద్ధతే ప్రాణ సంకటంగా మారిందని, వెంటనే ఆ హాస్పిటల్లో కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చినటువంటి ప్రాంతం నుండి ఒక లీటర్ వరకు ఫ్లూయిడ్ ను తొలగించి, దాదాపు 8 రోజులు నిరంతరంగా ఇంట్రావీనస్ ఇంజక్షన్ల సహాయంతో, ఇసౌక్షన్ తగ్గించి, మోకాలు %వీ=×% తీయగా -లిగమెంట్ టేర్ కూడా జరిగిందని గుర్తించి,చికిత్స అందించారు. ఆపదలో వచ్చిన రోగి - ప్రాథమిక చికిత్సకు కూడా పనికిరాని ప్రభుత్వ ఆసుపత్రి ఏ పరిస్థితుల్లో ఉందో, ఇటీవలనే కలెక్టర్ రెండు సార్లు తనిఖీ చేసి సూచనలిచ్చినా,తీరు మార్చుకోని వైద్యులకు చికిత్స చేస్తే గాని, వారి ప్రవర్తనలో మార్పు రాదని బాధితురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలకొద్ది ఇంటి పన్నులు వసూలు చేస్తూ కనీసం మట్టితో కూడా గుంతలు పూడ్చలేని దయనీయ స్థితిలో మునిసిపాలిటీ అధికారులు మిన్న కుండిపోవడం ప్రమాదాలతో ప్రాణం మీదకు వచ్చే పరిస్థితులు కల్పిస్తున్నారంటు ఆవేదన వ్యక్తం చేశారు.“ నేను రాను బిడ్డా -ఆ సర్కారు దావఖానకు” అనే నానుడికి జీవం పోసినట్లు కాకుండా, విద్యావంతుల జీవితాలతో కేవలం ఫస్ట్ ఎయిడ్ తోనే ఇలా బెంబేలెత్తే పరిస్థితులుంటే,ఆ హాస్పటల్ కు వచ్చే నిరక్ష్యరాస్యుల సంగతి ఎలా ఉంటుందోనని ఆలోచిస్తేనే ప్రశ్నార్థక పరిస్థితి. కాబట్టి ఈ ప్రభుత్వ ధావఖానాలో వైద్యులకే ముందు చికిత్సచేస్తే,వారు పేషెంట్ కు చేసే చికిత్స విలువలతో కూడి ఉంటుందని,అప్పుడే వారు వ ృత్తికి తెలుగు వెలుగు చేస్తూ ప్రాణాల్ని కాపాడుతారు.కాబట్టి తనకు జరిగిన ఈ ప్రాణ నష్టాన్ని మెడికల్ కౌన్సిల్ ద ృష్టికి తీసుకెళ్తానని, లీగల్ గా కూడా ముందుకెళ్తానని బాధితురాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణలో తాత్కాలికంగా జీరో పాఠశాలలు మూసివేత?

**డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఒక్కరు లేని జీరో ప్రభుత్వ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయ నున్నారు వాటిని ఈ విద్యా సంవత్సరం 2025 - 26 నుంచి ఏకీక ృత జిల్లా పాఠ శాలల విద్య సమాచారం (యూడైస్) గుణంకాల్లో చూపించరు ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిరయం తీసుకుంది, రాష్ట్రంలోని సుమారు 1,400లకు పైగా పాఠశాల లను తాత్కాలికంగా మూసివేయనున్నారు. మరి ప్రభుత్వం ఎందుకు ఈ నిర?యం తీసుకుంది అంటే.. ఇవన్నీ జీరో పాఠశాలలు, అంటే వీటిల్లో ఒక్క విద్యార్థి అలానే ఉపాధ్యాయులు ఇద్దరూ లేరు. దీంతో ప్రభుత్వం వీటిని తాత్కాలికంగా మూసి వేయాలని నిరయించుకుంది.ప్రభుత్వం ఈ నిర?యం తీసుకోవడానికి ప్రధాన కారణం.. జీరో పాఠశాలల విషయంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. తెలంగాణలో అత్యధికంగా 2,245 జీరో పాఠశాలలు ఉన్నాయి. అయితే వీటిల్లో 1,441 పాఠశాలల్లో



విద్యార్థులు, టీచర్ల పోస్టులు రెండూ లేవు. మరో 600 స్కూళ్లలో విద్యార్థులు లేకపోయినా టీచర్ల పోస్టులు మాత్రం ఉన్నాయి. టీచర్లు, విద్యార్థులు రెండూ లేని 1,441 పాఠశాలలను ప్రస్తుతానికి మూసివేస్తారు.మిగిలిన 600 పాఠశాలలు, అలానే ఇతర శాఖల పరిధిలో ఉన్న మరో 200కు పైగా జీరో పాఠశాలలపై త్వరలోనే నిర?యం తీసుకోనున్నారు. అయితే ఆయా గ్రామస్థులు తమ పిల్లలను బడికి పంపిస్తామని కోరితే.. ఆ స్కూళ్లను వెంటనే తెరిచి టీచర్లను నియమిస్తామని విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు.కేంద్ర విద్యాశాఖ.. ప్రతి విద్యా సంవత్సరం యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ లెక్కల ఆధారంగానే.. రాష్ట్రాల వారీగా పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచికను ప్రకటిస్తుంది. ఇందుకోసం ఆయా రాష్ట్రా ల్లో ఉన్న స్కూళ్ల సంఖ్య, ఉపాధ్యాయులు, విద్యార్థు ల వివరాలతో పాటుగా.. జీరో పాఠశాలలు, విద్యార్థి-ఉపాధ్యాయులు నిష్పత్తి వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని పీజీఐ స్కోర్‌ను నిరయి స్తారు. జీరో పాఠశాలలు ఎక్కువగా ఉంటే పీజీఐ స్కోర్ తగ్గుతుంది.దీన్ని ద ృష్టిలో ఉంచుకునే.. చాలా రాష్ట్రాలు జీరో స్కూళ్లను యూడైస్ గణాంకాల్లో చూపడం లేదు. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్‌లో 2024-25 యూడైస్ ప్రకారం 3,812 జీరో బడులు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ కు సమర్పించిన నివేదికలో వాటి సంఖ్యను 1,571గా చూపింది. అయితే తెలంగాణలో కూడా జీరో స్కూళ్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో.. ఈ అంశంలో ఇతర రాష్ట్రాల విధానాన్ని అనుసరించా లని రాష్ట్ర విద్యాశాఖ నిరయించింది.ఈ పాఠశాలలు ప్రస్తుతం పనిచేయడం లేదని (ఇన్ ఆపరేషనల్) చెప్పడమే సరైనదని అధికారులు అంటున్నారు. అయితే గ్రామస్తులు కోరితే.. ఈ స్కూళ్లను తిరిగి తెరుస్తామ ని.. గతంలో మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం 200 వరకు కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసిందని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ నిర?యం వల్ల యూడైస్ గణాంకాల్లో తెలంగాణ పనితీరు మెరుగుపడు తుందని ఆశిస్తున్నారు.

# ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఘనంగా వైట్ కోట్ సెర్మనీ**

**డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. విద్యార్థులు వద్దకు వెళ్లి వారి ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాన్ని తెలుసుకొని వారితో చర్చించారు. వైద్య కళాశాలలో ఉన్న ఖాళీల భర్తీకి క ృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులకు సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు ఉందని వివరించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు అన్ని పరీక్షల్లో ఉత్తీర?త సాధించాలని, జాతీయ స్థాయిలో జిల్లా కళాశాలకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత



వైద్యులుగా గుర్తింపు పొందాలన్నారు. తాము ఎంచుకున్న విభాగంలో మంచి డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# “కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి చేసుకుందాం”.



**- ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి.**

**- ఆకునూరులో తొలి గ్రామ జనరల్ బాడీ సమావేశం**

**డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

ఆకునూరు గ్రామ సమగ్ర అభివ ృద్ధికి పాలకవర్గం సహకారంతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్ అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ పాలకవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ ఎక్కడ కూడా తారతమ్యాలు లేకుండా గ్రామ అభివ ృద్ధే ధ్యేయంగా వార్డు సభ్యులకు గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఒక్కొక్కరిగా బాధ్యత తీసుకొని గ్రామాన్ని మరింత అభివ ృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ కడారి పల్లవి-భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, స్వర్గం రాజేష్ కుమార్ లు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందించిన విప్, ఇంచార్జి కలెక్టర్

**రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ**

**డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్



2023-24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023- 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామక ృష?, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

గంభీరావుపేట గ్రామంలోని బరిగలగూడెం కు చెందిన ఈరగారి మురళి %ం/శీ% నరసయ్య,%ఖస్త్రవ 42ఎతీం,ఝర: ూజ(మీఖశ్రీఖ%) ఇంటి మరమ్మత్తుల కొరకు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో ఐదు లక్షలు అప్పు తీసుకున్నాడు , అది తీర్చలేక మరియు కూలి పని దొరకగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ బాధపడుతూ ఉండేవాడు, నిన్న సాయంత్రం 5 గంటలకు బెడ్ రూమ్ లోకి వెళ్లి పడుకున్నాడు సాయంత్రం 6 గంటలకు వెళ్లి డోర్ తీయగా లోపలి వైపు గడియ పెట్టుకొని ఉన్నది డోర్ గట్టిగా నెట్టగా డోర్ ఓపెన్ అయినది నా భర్త ఇంటి స్లాబ్ హుక్ కి నైలాన్ తాడు తొ ఉరి పెట్టుకుని చనిపోయి వేలాడుతున్నాడు. నా భర్త ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది చనిపోయినాడు అని భార్య ఈరగారి దేవా %ఁ/శీ% మురళి ఫిర్యాదు ఇవ్వగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పి. అనిల్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంభీరావుపేట గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# గజ్వేల్ మాజీ సర్పంచ్ పోగుల కిష్టయ్య మరణం తీరని లోటు ఎన్ సీ రాజమౌళి

**గజ్వేల్ డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్ :**

గజ్వేల్ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు పోగుల కిష్టయ్య మరణవార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది అని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



అన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ గ్రామ సర్పంచ్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివని, ప్రజలతో మమేకమై, నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం క ృషి చేసిన నిబద్ధత కలిగిన నాయకుడని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు . ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు బొగ్గుల చందు, రహీం, పద్మశాలి సంఘం అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు ప్రేమ కుమార్, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# దేవాలయ పునరుద్దీకర పనులకు విరాళం అందజేసిన రాచులూరి జగధీష్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24: తెలుగు వెలుగు న్యూస్**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్, హెచ్ సి యు.టెలిఫోన్ ఎక్స్చేంజ్, ఎస్.బీ.ఐ.ఆర్ డీ.ఎదురుగా కొలువైఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ , నాగ దేవత దేవాలయం నిర్మాణపనుల కొరకు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ



, నాగ దేవత దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్. శంకర్, ఎన్. శ్రీనివాస్, వీరస్వామి, రోహిత్, శ్రీను, నరేష్, ప్రేమ్, జగదీష్, రాహుల్,మహేష్, వై. ప్రసాద్, చంద్ర మోహన్ గౌడ్, రాచులూరి జగధీష్ లు కలిసి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో రాచులూరి జగధీష్ దేవాలయ నిర్మాణపనులకు తనవంతు రూ.51000.లను యాభై ఒక్క వేల రూపాయలను విరాళంగా అందజేసారు. ఈ సందర్బంగ దేవాలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు స్థానిక కాంటెస్టడ్ కార్పోరేటర్ ఎల్లేష్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ , నాగ దేవత దేవాలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం, ఎల్లేష్ మాట్లాడుతూ , శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ , నాగ దేవత విగ్రహాల ప్రతిష్ట మరియు దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించగలనని తెలిపారు.

తెలుగు-వెలుగు

గురువారం డిసెంబర్ 25 2025

# కులాలకు-మతాలకు అతీతంగా క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తున్న ప్రభుత్వ అధికారులు

» జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ సేవలు ప్రశంసనీయం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 24**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలందరికీ సమానంగా సేవలు అందిస్తూ క్రైస్తవ సమాజ సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్న ప్రభుత్వ అధికారుల కృషి అభినందనీయమని క్రైస్తవ సంఘ నాయకులు, పెద్దలు, దైవ సేవకులు కొనియాడారు.జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ (మహమ్మద్ ఆయాజ్) సహకారంతో క్రైస్తవ సోదర సోదరీమణుల కోసం విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి ఎంతగానో అండగా ఉందని మరోసారి నిరూపితమైందని అన్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్, ఎంపీడీఓ పద్మావతి హాజరై క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని, క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. క్రైస్తవ దైవ సేవకుల సహవాసంలో కలసి వచ్చిన పలు వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని, ముఖ్యంగా క్రైస్తవులకు సమాధుల తోటల కోసం భూమి కేటాయింపు అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు.



ప్రభుత్వ క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం, నియోజకవర్గాల వారీగా క్రైస్తవులు ఎవరైనా మరణించినప్పుడు సమాధి చేసేందుకు అవసరమైన సమాధుల తోట స్థలాలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించడం క్రైస్తవ సమాజానికి ఎంతో భరోసా కలిగించే అంశమని అన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో క్రైస్తవ చర్చిల అభివృద్ధికి, ప్రార్థన మందిరాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవుల మతాచారాలు, పండుగలు, ప్రార్థన కార్యక్రమాలు శాంతియుతంగా, భద్రంగా నిర్వహించుకునేలా మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.



ఎంపీడీఓ పద్మావతి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న క్రైస్తవుల సమస్యలను కూడా గుర్తించి పరిష్కరించేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. క్రైస్తవ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ నాయకులు మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ అధికారులు ప్రత్యక్షంగా క్రైస్తవుల సమస్యలను విని, పరిష్కార మార్గాలు సూచించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా సమాధుల తోటలు, చర్చిల నిర్మాణానికి భూములు, ప్రార్థన మందిరాల రక్షణ, దైవ సేవకులకు భద్రత వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇవ్వడం చారిత్రాత్మక నిర?యమని అన్నారు.

క్రైస్తవ ప్రార్థన మందిరాలు, చర్చిలు, దైవ సేవకులు, క్రైస్తవ విశ్వాసుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని, అవసరమైన చోట ప్రభుత్వ భూములు అందించేందుకు ప్రయత్నిస్తామని తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ నిర?యాలు క్రైస్తవ సమాజంలో నూతన ఆశలు రేపుతున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దవార్లు నలువాల సత్యనారాయణ, గడ్డం శంకర్, సర్వేయర్ మనోజ్ రావు, వీణవంక గిర్దవరి రవి, క్రైస్తవ సంఘ పెద్దలు, దైవ సేవకులు, యువకులు, శ్రేయోభిలాషులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం ముగింపులో భారతదేశ ప్రజలందరికీ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాత ృత్వాలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో

**– గొర్రె మేకలకు నట్టల మందులు పంపిణీ**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిడిసెంబర్ 24**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గొర్రె మేకలకు నటల మందులు గ్రామపంచాయతీ సర్పంచ్ చైతన్య హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శాఖ వైద్యులు సిబ్బంది ఆరెగూడెం గ్రామంలో ఉన్నటువంటి కురుమ యాదవులకు సంబంధించిన గొర్రె మేకలకు మందులను పంపిణీ చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పశు వైద్య శాఖ సిబ్బంది తెలిపారు వెల్దుర్తి మండల కేంద్రంలోని ఉన్నటువంటి




గొర్రె మేకలకు మందుల పంపిణీ చేయడం జరుగుతుందని మండలంలోని కురుమ యాదవు లే కాకుండా గొర్రె మేకలను పెంచుకున్న వారు వెల్దుర్తి పశు వైద్యశాల కు వచ్చి నటల మందులను తీసుకోగలరని మీకు రావడానికి వీలుకాకుంటే మాకు సమాచారాన్ని ఇస్తే మీ గొర్రె మేకలు ఎక్కడ ఉన్నాయో అక్కడికి వచ్చి నటల మందులు వేయడం జరుగుతుందని పశువైద్య శాఖ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరెగూడెం ఉపసర్పంచ్ పాల్వంచ దుర్గయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తిరెడ్డి కుస్తీ రాజు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

– పట్టణాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న అధికారిని సత్కరించిన పంతాటి రవీందర్ %--% ఎం.ఏ. రషీద్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 24**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ జన్మదినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఆత్మీయతతో నిండిన వేడుకలకు వేదికైంది. పట్టణ ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శక పరిపాలన అందించాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్న కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు భూమి న్యూస్ %ద% తెలుగు వెలుగు దినపత్రిక ఎడిటర్ పంతాటి రవీందర్తో పాటు సీఈఓ ఎం.ఏ. రషీద్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీకి గత ఏడాది కాలంగా ఎండి ఆయాజ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం మాత్రమే కాకుండా ఆదర్శనీయమని అన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ,



పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక సదుపాయాల్లో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే స్పందించి పరిష్కరిస్తూ, అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో నడిపిస్తూ పట్టణాభివృద్ధికి బలమైన పునాది వేశారని కొనియాడారు.

సీఈఓ ఎం.ఏ. రషీద్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ ఒక క్రమబద్ధమైన, అభివృద్ధి దిశగా ప్రయాణించే పట్టణంగా రూపుదిద్దుకోవడంలో కమిషనర్ ఎండి ఆయాజ్ పాత్ర కీలకమని అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యలను విని, వాటికి కార్యాచరణ రూపకల్పన చేయడం ద్వారా ప్రజాభిమానం సంపాదించారని చెప్పారు. ఇటువంటి అధికారులు జమ్మికుంటకు మరికొంత కాలం సేవలందించాలన్నదే పట్టణ ప్రజల ఆకాంక్షగా మారిందని తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఎండి ఆయాజ్ స్పందిస్తూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన పంతాటి రవీందర్, ఎం.ఏ. రషీద్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంట ప్రజల సహకారం, మున్సిపల్ సిబ్బంది అంకితభావం వల్లే అభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి, జమ్మికుంటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొని కమిషనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం మొత్తం సానుకూల వాతావరణంలో, అభివృద్ధి సంకల్పంతో సాగి చివరికి శుభాకాంక్షలతో ముగిసింది.

## ఏఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీపీ రజినీకాంత్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రుత్విక్ సాయిని బుధవారం సబ్ కోర్టు ఏపీపీ అవధూత రజినీకాంత్ ఏఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం వద్ద, అలాగే నాంపల్లి గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.

ఈ సదస్సుల్లో ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యత, ఉపయోగాలు, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు కలిగే లాభాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు పెద్ద సంఖ్యలో విచ్చేసిన రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష?, పీఏసీఎస్ ఇంచార్జి ఛైర్మన్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీత, పీఏసీఎస్ సీఈవో లక్ష్మణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

**– మెరుగైన దిగుబడి..అధిక ఆదాయం**
**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి ఆదాయం వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖా ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు.



అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్ లో స్వయం సంవృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలో లోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు

**సాగుకు ముందుకు..**

అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ రైతులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రైతులు మండలంలో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష?, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శం భీమదేవరపల్లి సర్పంచ్

– మొన్న గౌరవ వేతనం గ్రామ అభివృద్ధి కోసమేనని ప్రకటన
– నేడు పల్లె దవాఖానకు కుర్చీలు అందజేత

**తెలుగు వెలుగు -భీమదేవరపల్లి:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి పదవి బాధ్యతలు చేపట్టిన రోజు నుండి గ్రామ అభివృద్ధి కోసం తమ ఉదారతను చాటుతున్నారు. పదవి బాధ్యతలు స్వీకరణ రోజున తనకు ప్రభుత్వము నుండి వచ్చే తన గౌరవ వేతనాన్ని గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పల్లె దవాఖానను బుధవారం సందర్శించారు. కుర్చీలు లేకపోవడంతో దవాఖానకు వస్తున్న గర్భిణీలు, బాలింతలు కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అప్పటికప్పుడే తన సొంత ఖర్చులతో కుర్చీలను కొనుగోలు చేసి దవాఖానలో ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్ మంచి పనులు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# బిగ్ బ్రేకింగ్: కాంగ్రెస్‌లో నాయకత్వ సంక్షోభం - రాహుల్‌కు వ్యతిరేకంగా ప్రియాంక గాంధీ డిమాండ్ ముదురుతోంది

**న్యూఢిల్లీ:**
కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ పోరు తీవ్ర రూపం దాలుస్తోంది. రాహుల్ గాంధీ నాయకత్వంపై అసంత ృప్తి వ్యక్తం చేస్తూ, పార్టీ పగ్గాలు ప్రియాంక గాంధీకి అప్పగించాలనే డిమాండ్ రోజురోజుకీ బలపడుతోంది. ఇప్పటికే పార్టీ లోపల రాహుల్ %--% ప్రియాంక వర్గాలుగా చీలిపోయిన పరిస్థితి కనిపిస్తోంది.
ఇటీవల జరిగిన శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రియాంక గాంధీ చేసిన ప్రసంగం పార్టీ నేతలు, కార్యకర్తలను ఆకట్టుకోవడంతో ఆమెకు మద్దతు పెరుగుతోంది. మరోవైపు రాజకీయంగా కీలక సమయాల్లో రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల్లో బిజీగా ఉండటం, సీనియర్ నేతలకు కూడా అందుబాటులో లేకపోవడం, ఆయన ప్రచారం చేసిన చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఓటమి పాలవడం వంటి అంశాలు పార్టీ శ్రేణుల్లో అసంత ృప్తిని మరింత పెంచుతున్నాయి.



సీనియర్ జర్నలిస్టు స్వాతి చతుర్వేది ఎన్‌డీటీవీ వెబ్‌సైట్‌లో రాసిన కథనంలో, రాహుల్ గాంధీ పార్టీకి తగిన సమయం కేటాయించకపోవడంపై సీనియర్ నాయకత్వం అసంత ృప్తిగా ఉందని, అందుకే ప్రియాంక గాంధీని ముందుకు తేవాలని వారు భావిస్తున్నారని పేర్కొన్నారు.
ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రియాంక గాంధీకి అవకాశం ఇస్తే ఆమె ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన నాయకురాలిగా దేశాన్ని నడిపించగలరని అన్నారు.
ఈ వ్యాఖ్యలకు మరింత దుమారం రేపుతూ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా కూడా రంగంలోకి దిగారు. ప్రియాంక గాంధీ "పెద్ద పదవి"కి అన్ని విధాలా అర్హురాలు అని ఆయన మీడియాతో వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.
మొత్తానికి కాంగ్రెస్‌లో నాయకత్వంపై అంతర్గత కలహాలు బహిర్గతమవుతుండగా, రాబోయే రోజుల్లో ఈ పరిణామాలు పార్టీ భవిష్యత్తును ఏ దిశగా తీసుకెళ్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 24**




విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల నిర్వాహకులు వీరయ్య , ప్రధానోపాధ్యాయులు మహీజ అధ్యక్షతన వేదికపై పిల్లలు న ృత్య, గానాలతో అందరినీ అలరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్రిస్మస్ పండుగ ప్రత్యేకత గురించి, ఏసుక్రీస్తు పుట్టుక గురించి విద్యార్థులకు తెలియజేయడం. జరిగింది. క్రిస్మస్ చెట్టును చాలా బాగా అలంకరించడం, సాంటాక్లాస్ వచ్చి ప్రేమతో పిల్లలకు చాక్లెట్స్ ఇవ్వడం కేక్ కట్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల నివారణపై ఆలయ ఉద్యోగులకు అవగాహన

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ లడ్డు తయారీ విభాగంలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వేములవాడ అగ్నిమాపక శాఖ సీఐ అనిల్ కుమార్ బుధవారం ఆలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో భయాందోళనలకు లోనుకాకుండా, సమయోచితంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, సూపరిండెంట్ శ్రీకాంత్ చారి, బొడుసు మహేష్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది, దేవాలయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో నిలిచినప్పుడే గెలుపు సాధ్యం

- జీహెచ్ఎంసీ 2028 ఎన్నికలకు ఇప్పటినుంచే రిహార్సల్స్ మొదలు పెట్టాలి

మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం








**తెలుగు వెలుగు ప్రతినిధి మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా ఎ డిసెంబర్ 24,**
భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా స్థాయి ముఖ్య సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జీ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. పార్టీ జిల్లా, మండల, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.
వాజపేయి నినాదంతో కార్యకర్తలకు ఉత్సాహం
ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ ఈటల రాజేందర్ ప్రసంగిస్తూ,
"చోటే మన్ సే కోయి బడా నహీ హెూతా%ొా
%టూటే మన్ సే కోయి కడా నహీ హెూతా"
అనే భారత రత్నం అటల్ బిహారీ వాజపేయి మాటలను స్మరించారు.
ఈ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ కార్యకర్తలంతా ధైర్యంగా, క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
బీజేపీ ప్రయాణం %--% గుజరాత్ నుంచి తెలంగాణ వరకూ
ఒకప్పుడు దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఉన్న కాలాన్ని ఈటల గుర్తు చేశారు. ఒకరు గుజరాత్ నుంచి, మరొకరు తెలంగాణ నుంచి ఉండేవారని, కానీ నేడు గుజరాత్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ కూడా బలమైన బీజేపీ రాష్ట్రంగా మారాలని జాతీయ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు.
"ఆ లక్ష్యాన్ని మనమే సాధించాలి%ొా% సాధించి చూపిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.
ప్రజల మధ్య ఉండకపోతే రాజకీయ విజయాలు సాధ్యం కావు
ప్రజల హ ృదయాల్లో నిలిచిన నాయకుడు ఉంటేనే విజయం సాధ్యమని ఈటల స్పష్టం చేశారు. నాయకుడికి గౌరవం, గ్లామర్ లేకపోతే పార్టీ ఎదగదని, అలాగే ప్రజల సమస్యలను ప్రేమతో విన్నీ పరిష్కరించే నాయకత్వం అవసరమని అన్నారు.
పాత %--% కొత్త అనే తేడాలు లేకుండా గెలుపే ఏకైక ప్రమాణంగా పనిచేయాలని సూచించారు.
బూత్ స్థాయి నుంచే విజయానికి పునాది
ఎంపీ గెలవడం కంటే వార్డు మెంబర్, మున్సిపల్ కౌన్సిలర్ గెలవడం కష్టమని పేర్కొంటూ,
బూత్ గెలిస్తేనే ఎన్నికలు గెలుస్తామని అన్నారు.
దీనికోసం కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడాలని పిలుపునిచ్చారు.
ఓట్ల శాతం పెరుగుతున్న బీజేపీ
ఎమ్మెల్యే ఎన్నికల్లో బీజేపీకి 15 శాతం ఓట్లు వచ్చాయని, ఎంపీ ఎన్నికల్లో అది 35 శాతానికి పెరిగిందని ఈటల తెలిపారు.
దేశంలో శాంతి, అభివ ృద్ధి, అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ట పెరగాలంటే మోదీ గారే ప్రధాని కావాలని ప్రజలు స్పష్టంగా తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.
జీహెచ్ఎంసీపై ప్రత్యేక ద ృష్టి
గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 కార్పొరేటర్లను గెలిపించుకున్నామని గుర్తుచేశారు.
ఈసారి కొన్ని పార్టీలను రాజకీయంగా బొంద పెట్టే స్థాయిలో పోరాటం ఉంటుందని హెచ్చరించారు.
ఓల్డ్ సిటీలో తక్కువ ఓటర్లతో డివిజన్లు ఉండగా, గాజులరామారం వంటి ప్రాంతాల్లో భారీ ఓటర్లు ఉండటం అన్యాయమని,
అన్ని డివిజన్లలో ఓట్ల సంఖ్య సమానంగా ఉండేలా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.
హైదరాబాద్ %--% ప్రపంచ స్థాయి మహానగరం
న్యూయార్క్, ఢిల్లీ, ముంబై, చెన్నై కంటే విస్తీర?ంలో హైదరాబాద్ పెద్ద నగరమని,
సుమారు 2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర?ం కలిగిన ఏకైక నగరం హైదరాబాద్ అని ఈటల తెలిపారు.
కాషాయ జెండా ఎగరాలి - అదే లక్ష్యం
జీహెచ్ఎంసీలో మన కార్పొరేటర్లను మనమే గెలిపించుకోవాలని,
ఈ గడ్డపై అంతిమంగా ఎగరాల్సింది కాషాయ జెండానే అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.
జీహెచ్ఎంసీ 2028 ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే రిహార్సల్స్‌లా పనిచేయాలని సూచించారు.
365 రోజులు అందుబాటులో ఉంటా
పార్టీ కోసం, కార్యకర్తల కోసం తాను 365 రోజులు అందుబాటులో ఉంటానని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.
కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని పేర్కొంటూ సమావేశాన్ని ముగించారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో లబ్ధిదారులకు నూతన వస్త్రాలు

- అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గ ృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్నయని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఎమ్మెల్యే చొరవతోనే తాత్కాలిక షెడ్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 24:**




ఎమ్మెల్యే చొరవతోనే తాత్కాలిక షెడ్లు వేసుకోవాగలిగామని చిరు వ్యాపారస్తులు తెలిపారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరిఖని చౌరస్తాలోని సింగరేణి కాంప్లెక్స్ ను సింగరేణి యజమాన్యం తొలగించిన సమయంలో కిరాయిదారులకు ఉన్న మేమంతా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్, ఆర్జి -1 జిఎంని కలిసి మా ఉపాధికి ఇబ్బంది కలుగుతుందని అభ్యర్థించామన్నారు. మా అభ్యర్థన మేరకు తాత్కాలికంగా ఎదురుగా ఉన్న సింగరేణి స్థలంలో షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారని, ఇందుకోసం ఎమ్మెల్యే ఎంతో చొరవ చూపారన్నారు. అలాగే చౌరస్తాలో మరోవైపు ఉన్న దుకాణాలను సైతం తొలగించి నేపథ్యంలో కూడా వ్యాపారులమైన మా అభ్యర్థన మేరకు మాకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి ఎమ్మెల్యే చొరవ చూపారని తెలిపారు. గోదావరిఖనిలో జరుగుతున్న చాలా రోడ్ల విస్తరణలో, అలాగే చాలా చిరు వ్యాపారులకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారన్నారు. నూతన షాపుల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అందులో అదే గదులను కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

# మల్లేష్ కుటుంబానికి తెలుగు వెలుగు చేయాలని అఖిలపక్ష జే.ఏ.సి ఎర్పాటు

- నేడు మల్లేష్ దీక్ష శిబిరం అఖిల పక్ష జే.ఎ.సి కమిటీ సభ్యులు హాజరు కావాలి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన సమావేశం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 24:**
రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని మల్లేష్ కుటుంబానికి తెలుగు వెలుగు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జే.ఎ.సి ఎర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన స్దానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో అఖిల పక్ష జే.ఎ.సి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బాగా గోదావరిఖనిలో జరుగుతున్న అక్రమ కుల్చవేతలు చిరు వ్యాపారుల దుకణాల కుల్చివేతలపై చర్చించారు. చిరు వ్యాపారులకు నూతనంగా నిర్మాణం చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో దుకణాలు ఉచితంగా ఇవ్వాలని, ఇటివల గోదావరిఖని పట్టణంలో దారి మైసమ్మ గుడులను కుల్చిన అధికారులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిరిశెట్టి మల్లేష్ దీక్షకు మద్దతుగా జే.ఎ.సి కమిటి దీక్షలో పాల్గోని పూర్తి కార్యచరణ దీక్ష శిబిరం వద్ద ప్రకటిస్తామని జే.ఎ.సి కమిటి తెలిపారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రాంతంలోని కార్మిక సంఘాలు వ్యాపారులు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను అఖిల పక్ష జే.ఎ.సిలోకి అహ్వానిస్తున్నమని వారు కలసి రావాలని కోరారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు తోట వేణు, బీ.జే.పి పార్టీ మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, న్యూ ఇండియా పార్టీ నాయకులు జే.వి.రాజు, వేముల అశోక్, ఐఎఫ్టియు నాయకులు క ృష?, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తోకల రమేష్ తో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల క ృష?వేణి, గాధం విజయ, జనగామ కవిత సరోజినీ, బుర్రి వెంకటేష్, రమ్య యాదవ్, ఇరుగురాళ్ల శ్రావన్,

# బంగ్లా దాడులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 24**
మంథని టౌన్: బంగ్లాదేశ్ లో హిందువులపై దాడిని వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. బుధవారం మంథని పట్టణంలో విశ్వహిందూ పరిషత్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భజరంగ్ దళ్ కార్యకర్తలు గాంధీ చౌక్ నుండి చౌరస్తా వరకు క్రోవత్తి నిర్వహించారు. బంగ్లా దాడులకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.... బంగ్లాదేశ్ లో మైనార్టీలపై దాడి అమానుషమని, వెంటనే మైనార్టీలపై దాడి ఆపాలని డిమాండ్ చేశారు. హిందువులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. దీపక్ దాస్ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని ప్రఖండ బాధ్యులు రావుల సతీష్, విశ్వహిందూ పరిషత్ మంథని ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి నామిని నగేష్, భజరంగ్ దళ్ సంయోజక్ నరెడ్ల రాజేష్, సభ్యులు రాజమౌళి గౌడ్, తూర్పటి రాము, నరేందర్ రెడ్డి, సాయి, కేక్కర్ల అనిల్ కుమార్, గగ్రెపల్లి వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భజరంగ్ దళ్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల రిలే నిరహార దీక్షకు మద్దతు ప్రకటించిన ఎస్ టి యు రాష్ట్ర అధనపు ప్రధానకార్యదర్శి సాన కిషన్

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 24**



రిటైర్డ్ ఉద్యోగుల రిలే నిరహార దీక్షకు మద్దతిచ్చి సాన కిషన్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్,టిఎస్ జిఎల్ఐ సొమ్మును ఎటువంటి షరతులు లేకుండా ఏకమొత్తంగా చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని లేని యెడల ఇట్టి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ తెలియజేయడం జరిగింది

# ముమ్మాటికి దుద్దిళ్ల అనుచరులే చెక్‌డ్యాం కూల్చేశారు

**– ఎమ్మెల్యే శ్రీధర్ ప్రెస్‌మీట్ మాటలే ప్రత్యక్ష సాక్ష్యం**
**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘాటు విమర్శలు**





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 24**

చెక్‌డ్యాంలు నీళ్ల కోసం..మాఫియా కోసం కాదు
నాణ్యత పేరిట అధికారులను భయపెడుతున్న ఎమ్మెల్యే
విచారణ లేకుండానే ఎమ్మెల్యే, అనుచరులపై కేసులు నమోదు చేయాలిలిలి
%--% మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘాటు విమర్శలు

అడవిసోమన్‌పల్లి మానేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అనుచరులే కావాలని, పక్కా ప్రణాళికతో కూల్చివేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే శ్రీధర్ ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.
బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ, ఈ చెక్‌డ్యాం కూల్చివేత ప్రమాదవశాత్తూ జరిగిందని చెప్పడం పూర్తిగా అవాస్తవమని, ఇది సహజంగా కూలిన నిర్మాణం కాదని, సూచిత విధ్వంసమేనని స్పష్టం చేశారు.
ముందునుంచి ఈ ప్రాంతంలో చెక్‌డ్యాంల నిర్మాణం తనకు ఇష్టం లేదని బహిరంగంగానే పదేపదే చెప్పిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్, అదే ద్వేషంతో తన అనుచరుల ద్వారా అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాంను కూల్చివేయించాడని ఆరోపించారు. చెక్‌డ్యాం పరిశీలన సమయంలో ఎమ్మెల్యే మాట్లాడిన తీరు, చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆయన తన తప్పును పరోక్షంగా ఒప్పుకున్నట్టేనని పుట్ట మధూకర్ వ్యాఖ్యానించారు.
చెక్‌డ్యాంలు ఇసుక మాఫియా కోసమే నిర్మించారని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అవగాహనలేమి, అవివేకానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. ఎక్కడైనా చెక్‌డ్యాంలు ఇసుక కోసం కడతారా? లేక నీటిని నిల్వ చేసి రైతులకు, పశువులకు, పక్షులకు ఉపయోగపడేందుకు కడతారా? అని ఆయన ప్రశ్నించారు. చెక్‌డ్యాం ఉంటే నీరు నిలుస్తుందని, ఆ నీటిని మాఫియా ఎత్తుకుపోతుందా? అని నిలదీశారు. అసలు చెక్‌డ్యాంలు లేకపోతేనే ఇసుక దోపిడీ, మాఫియా కార్యకలాపాలు సులభంగా సాగుతాయనే సత్యం కూడా తెలియని స్థితిలో ఎమ్మెల్యే మాట్లాడడం ఆశ్చర్యకరమన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో భూగరజేలాల పెంపు, వ్యవసాయానికి నీటి లభ్యత, గ్రామీణ ఆర్థికాభివృద్ధి, పశువులు%--%పక్షులు%--%జలచరాల సంరక్షణ అనే మహత్తర లక్ష్యాలతో చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టిందని గుర్తు చేశారు. అప్పట్లో బొక్కలవాగుపై కూడా చెక్‌డ్యాం అవసరం లేదని దుద్దిళ్ల శ్రీధర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేస్తూ, చెక్‌డ్యాంల పట్ల ఆయనకు ఉన్న వ్యతిరేక ధోరణి కొత్తది కాదన్నారు.
ఇటీవల వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఇది సహజంగా కూలిన ఘటన కాదని, ఖచ్చితంగా పేల్చివేతే అని స్పష్టం చేశారని పుట్ట మధూకర్ తెలిపారు. అయినా ప్రభుత్వం, ఎమ్మెల్యే కలిసి నిజాలను దాచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.
చెక్‌డ్యాం నాణ్యత లేదంటూ ఎమ్మెల్యే ముందే బహిరంగంగా వ్యాఖ్యానించి, ఆ తర్వాత విచారణకు ఆదేశించామని చెప్పడం ద్వారా అధికారులను పరోక్షంగా భయపెట్టి తమకు అనుకూలంగా నివేదికలు రాబట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. ఒక మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి నాణ్యత లేదని ముందే తేల్చి చెప్పినప్పుడు అధికారులు భిన్నమైన నివేదిక ఇస్తారా? అని ప్రశ్నించారు. ఇది స్పష్టమైన అధికార దుర్వినియోగమని అన్నారు.
రెండేళ్లుగా విచారణలంటూ కాలయాపన తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, దుద్దిళ్ల శ్రీధర్ ఒక్క రూపాయి పనీ చేయలేదని తీవ్ర విమర్శలు చేశారు. ఆరోపణలు చేయడం, విచారణకు ఆదేశించామని ప్రకటించడం తప్ప ఒక్క కేసును కూడా తుది దశకు తీసుకెళ్లలేదన్నారు.
ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా మంథని ఎమ్మెల్యే తమ్ముడు మెడికల్ కాలేజీ ఉద్యోగాలను ఐదు నుంచి పది లక్షల రూపాయలకు అమ్ముకున్న వ్యవహారంపై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇసుక బంద్ చేస్తామని అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.
ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, ఇండ్లు కూలగొట్టడం తప్ప ప్రజలకు మేలు చేసిన ఒక్క ఉదాహరణ అయినా ఉందా? అని ఆయన నిలదీశారు. మంథనిలో మాజీ వార్డు కౌన్సిలర్ ఇళ్లను ముందుగా అనుమతి ఇచ్చి, తర్వాత అన్యాయంగా కూల్చివేయడం దుర్మార్గమని ఆరోపించారు.
దేశంలో ఎక్కడా చెక్‌డ్యాంలకు వ్యతిరేకంగా మాట్లాడే ఎమ్మెల్యేలను చూడలేదని, కానీ మంథనిలో మాత్రం దుద్దిళ్ల శ్రీధర్ ఒక్కడే చెక్‌డ్యాంలకు వ్యతిరేకంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఇది రైతాంగానికి, గ్రామీణ ప్రజలకు వ్యతిరేకమైన ధోరణి అని అన్నారు.
సమాజం మేల్కొనే వరకు, ప్రజలు చైతన్యవంతులు అయ్యే వరకు తాను ఈ పోరాటాన్ని ఆపనని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. అవసరమైతే మీపై రౌడీషీట్ ఓపెన్ చేయిస్తానని హెచ్చరించారు.
అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాం కూల్చివేతపై విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, విచారణ లేకుండానే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌తో పాటు ఆయన అనుచరులపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తేనే సమాజం బాగుపడుతుందని, ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని ఆయన వ్యాఖ్యానించారు.

# జీవో-252 సవరణకు పట్టుపడుతున్న జర్నలిస్టు సంఘాలు

**– ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఐక్య కార్యాచరణకు రంగం సిద్ధం**
**– 27న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం**
**– జర్నలిస్టు సంఘాల అత్యవసర భేటీలో కీలక నిర?యాలు**
**– తప్పుల తడకగా ఉన్న జీవో 252ను సవరించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక**



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 24 :**
రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ నిబంధనలను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. జర్నలిస్టుల హక్కులను హరించేలా, మీడియా స్వేఛను కట్టడి చేసే విధంగా ఈ జీవో ఉందని ఆరోపిస్తూ పలు జర్నలిస్టు సంఘాలు బుధవారం హైదరాబాద్‌లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించాయి.
ఈ సమావేశంలో జీవో 252లో ఉన్న లోపాలు, లోతైన అస్పష్టతలు, జర్నలిస్టులను అయోమయానికి గురిచేసే నిబంధనలపై సుదీరంగా చర్చించారు. అటు జర్నలిస్టులకు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరిస్తూ, తప్పుల తడకగా ఉన్న జీవో 252ను సవరించాల్సిందేనని ప్రభుత్వంపై సమిష్టిగా ఒత్తిడి తెచ్చేందుకు ఐక్య కార్యాచరణ చేపట్టాలని సమావేశం నిర?యించింది.
పాల్గొన్న జర్నలిస్టు సంఘాలు %--% ప్రముఖులు
ఈ అత్యవసర సమావేశంలో
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్
%అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం
%ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్
%తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం
%సంఘాల ప్రతినిధులు మామిడి సోమయ్య, కే. కోటేశ్వర రావు, పులిపలుపుల ఆనందం, అనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.
27న రౌండ్ టేబుల్ సమావేశం
ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర?యాలను మీడియాకు వెల్లడించిన సంఘ నాయకులు,
ఈ నెల 27న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, అందులో అన్ని జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టులు, డిజిటల్ మీడియా ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని నిర?యించినట్లు తెలిపారు.
ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జీవో 252లోని ప్రతి నిబంధనను సూక్ష్మంగా విశ్లేషించి, సవరణలకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) ఏర్పాటు చేసి ఉద్యమానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు.
రెండు కార్డుల విధానం %--% అయోమయం
ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు అంటూ రెండు రకాల కార్డులు ఇస్తామని నిర?యించడం ద్వారా జర్నలిస్టులను తీవ్రమైన అయోమయానికి గురిచేస్తోందని సంఘాలు మండిపడ్డాయి.
అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారం సేకరించేందుకు మాత్రమేనని
మీడియా కార్డు సంక్షేమ పథకాల కోసం మాత్రమేనని పేర్కొనడం తార్కికత లేని నిర?యమని విమర్శించారు.
డెస్క్ జర్నలిస్టులు కేవలం సంక్షేమ పథకాలకే పరిమితమవ్వాలన్న నిబంధన జర్నలిజం ఆత్మకు విరుద్ధమని వారు స్పష్టం చేశారు.
డిజిటల్ మీడియాకు భారీ అన్యాయం
తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, అది కూడా వెబ్‌సైట్లకే పరిమితం చేయడం తీవ్ర అన్యాయమని అన్నారు.
ఈ కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ కార్డుల సంఖ్య భారీగా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
గత ప్రభుత్వ హయాంలో సుమారు 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ కాగా, కొత్త జీవో అమలైతే 10 వేలకుపైగా కార్డులకు కోత పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
డూప్లికేట్ కార్డుపై ఫీజు - FI=% నిబంధన సరికాదు
కార్డు పోతే డూప్లికేట్ కార్డు తీసుకోవడానికి రూ.250 ఫీజు విధించడం, పైగా తప్పనిసరిగా పోలీస్ FIR తీసుకురావాలని చెప్పడం అనవసర వేధింపులేనని సంఘాలు అభిప్రాయపడ్డాయి.
నియోజకవర్గ కార్డుల రద్దుపై అభ్యంతరం
గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు అక్రెడిటేషన్ కార్డు ఉండేదని, ఇప్పుడు దాన్ని రద్దు చేసి స్టేట్, జిల్లా, మండల స్థాయిలకే పరిమితం చేయడం సరికాదని అన్నారు.
ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.
కోటా రద్దు %--% ఫ్రీలాన్స్ పరిమితి
ఇంతకు ముందు జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటాలు ఉండేవని, వాటిని రద్దు చేసి ఫ్రీలాన్స్ కోటాలో కూడా కార్టూనిస్టులకు మాత్రమే పరిమితం చేయడం వివక్షపూరితమని విమర్శించారు.
విద్యార్హతల పేరుతో అనుభవానికి అన్యాయం
రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్‌కు డిగ్రీ లేదా ఐదేళ్ల అనుభవం, జిల్లా%--%మండల స్థాయిలో ఇంటర్మీడియట్ తప్పనిసరి చేయడం ద్వారా అనుభవజ్ఞులైన జర్నలిస్టులను పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.
చిన్న పత్రికలపై కక్షసాధింపు
ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను పూర్తిగా చిదిమేసే ప్రయత్నం జరుగుతోందని, ఇది మూలిగే నక్క మీద తాటి కాయ పడినట్లేనని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అత్యంత కఠినమైన అక్రెడిటేషన్ నిబంధనలు విధించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.
జీవో 252 సవరణ తప్పనిసరి
ఈ నెల 27న జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో జీవో 252పై లోతైన చర్చ జరిపి, ప్రభుత్వానికి స్పష్టమైన ప్రతిపాదనలు పంపుతామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి కూడా వెనుకాడబోమని జర్నలిస్టు సంఘాలు స్పష్టం చేశాయి.

# రంగయ్యపల్లి సర్పంచ్ మండల రజిని బిజెపిలో చేరిక



**తెలుగు వెలుగు –భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి సర్పంచ్ మండల రజిని తో పాటు వార్డు సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ రంగయ్యపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి ప ృథ్వీరాజ్, నాయకులు సింగం రాజేందర్, మేకల రాజు జిమ్మల శ్రీనాథ్, సంజయ్, అజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెంట్రల్ గవర్నమెంట్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది సాయిని మల్లేశం.



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 24**
సెంట్రల్ గవర్నమెంట్ న్యాయ విభాగ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా కరీంనగర్ కు చెందిన ప్రముఖ న్యాయవాది , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ భారత ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా తనకు అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలుతెలిపిన

**బిజెపి కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 24**
జమ్మికుంట పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎండి ఆయాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ ఘనంగా శు భాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ గత ఏడాది కాలంగా చూపిస్తున్న అంకితభావం, నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణంలో పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలలో కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించడంలో ఆయన ముందుంటున్నారని అన్నారు.అధికారిగా మాత్రమే కాకుండా ప్రజల సమస్యలను అర్థం చేసుకునే సేవాభావంతో కమిషనర్ పనిచేస్తున్నారని, ఇది ప్రతి అధికారికి ఆదర్శంగా నిలుస్తుందని రాజేష్ ఠాకూర్ తెలిపారు. జమ్మికుంట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కమిషనర్ కి దేవుడు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఇంకా ఎన్నో సంవత్సరాలు జమ్మికుంట ప్రజలకు సేవలందించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు శ్రీ శనిగరపు రవి, నాగపురి విజయ్, ఇల్లందుల శ్రీనివాస్‌తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కమిషనర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ధరల వివరాలు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 24**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో నేటి ధరలు ప్రకటింపు
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న %--% సదానందం ఆధ్వర్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో బుధవారం రోజున జరిగిన లావాదేవీలకు సంబంధించిన మార్కెట్ ధరలను అధికారులు ప్రకటించారు.
తేది : 24-12-2025 (బుధవారం) న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉదయం నుంచే పత్తి రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకువచ్చారు. అధికారులు, సిబ్బంది సమక్షంలో వేలం ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించారు.
నేటి మార్కెట్ అరైవల్స్ వివరాలు :
కాటన్ విడి పత్తి :
- మొత్తం క్వింటాళ్లు : 253
- వచ్చిన వాహనాలు : 39
- నమోదైన ధరలు :
గరిష‘ ధర : -7,450/-
మధ్య ధర : -7,350/-
కనిష‘ ధర : -7,000/-
ఈ ధరలతో రైతులు కొంతమేర సంతృప్తి వ్యక్తం చేశారు. మార్కెట్‌కు మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు. నాణ్యత ఆధారంగా ధరలు నిర?యించబడ్డాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేలం ప్రక్రియను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.
కాటన్ బ్యాగ్స్ :
-క్వింటాళ్లు : 00
- రైతులు : 00
- ధరలు : నిల్
ఈ రోజు కాటన్ బ్యాగ్స్‌కు సంబంధించి ఎటువంటి అరైవల్స్ నమోదు కాలేదని మార్కెట్ కమిటీ అధికారులు స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లి స్వప్న %--% సదానందం మాట్లాడుతూ, రైతులకు అనుకూలంగా మార్కెట్ నిర్వహణ చేపడుతున్నామని, పారదర్శకంగా వేలం ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
రైతులు తమ పంటను నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి, ప్రభుత్వ నిర్దేశించిన నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ‘టెట్’ టెన్షన్



**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24, 2025**

పరీక్షలంటే సహజంగా విద్యార్థులకు టెన్షన్ ఉంటుంది. కానీ, ఇప్పుడు ఆ భయం ఉపాధ్యాయులనూ పట్టుకుంది. భారత అత్యున్నత న్యాయస్థానం ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేస్తూ ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటిన తీర్పు వెలువరించింది. ఈ తీర్పు ప్రకారం వీరంతా రెండేండ్లలోపు టెట్‌రాసి ఉత్తీర్ణులవ్వాలి. లేదంటే ఉద్యోగాలకే ఎసరొచ్చే ప్రమాదం ఉంది. ఇక్కడ తీర్పును తప్పు పట్టడం ఎవరి ఉద్దేశం కాదు, కానీ, దీనిపై రివ్యూ పిటిషన్ వేయాల్సిన బాధ్యత కేంద్రానిది. ఎందుకంటే దీన్ని అమలు చేయకూడదని ఇప్పటికే ఐదు రాష్ట్రాలు సహా ఉపాధ్యాయ వర్గాలు, సంఘాలు సుప్రీంలో ముప్ఫయి వరకు పిటిషన్లు దాఖలు చేశాయి. సమస్యను పరిష్కరించాల్సిన ఎన్‌సీటీఈ, కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ నాలుగు నెలలు అవుతున్నా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. ఇది న్యాయపరమైన తీర్పు అనడం కంటే, ఒక విధాన వైఫల్యానికి వచ్చిన తుదిముద్రలా మారింది. ఏ రకంగా చూసినా విద్యారంగం మీద ప్రభావం చూపే నిర్ణయమిది!

విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి టెట్ తప్పనిసరి చేస్తూ 2010 ఆగస్టు 23న నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) ఉత్తర్వులు జారీ చేసింది. దీని తర్వాత టెట్ అర్హత సాధించిన వారే డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఐదేండ్లలోపు సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు మినహా రాష్ట్రంలో వివిధ క్యాడర్లలో ఉన్న మిగతావారు టెట్ రాయాల్సి ఉంటుంది. మినహాయింపువారు కూడా పదోన్నతులు పొందాలంటే టెట్ తప్పనిసరి. 2010కంటే ముందు కేవలం డీఎస్సీ పరీక్షను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబరచిన వారికి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక చేసింది. సుప్రీంతీర్పు నేపథ్యంలో 2027 ఆగస్టు 31వ తేదీలోపు వీరంతా టెట్ ఉత్తీర్ణులు కావాల్సి ఉంది. దేశంలో ఇరవై ఐదు లక్షల వరకు ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంఖ్య 45,742లుగా ఉన్నది. వీరందరిపై టెట్ ప్రభావం చూపుతుంది. ఉపాధ్యాయుల ఆమోదయోగ్యం లేని ఇలాంటి సంస్కరణలు విద్యారంగాన్ని గందరగోళ పరచడమే కాదు, సంక్షోభంలోకి నెడతాయి.

ఉద్యోగంలో చేరినప్పుడు లేని నిబంధన సర్వీసులోకి వచ్చాక తీసుకురావడం సహేతుకం కాదు. పదేండ్లు, పదిహేనేండ్లు పనిచేసిన తర్వాత ఉద్యోగ భద్రతకు ముడిపెట్టి అమలు చేస్తామనడం నిజంగా అన్యాయం. ఉపాధ్యాయుడు పిల్లలకు పాఠాలు చెప్పాలి. పరీక్షలు నిర్వహించాలి, మూల్యాంకనాలు చేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలి. వీటన్నింటితో పాటు టెట్ కోసం ప్రత్యేకంగా చదవాలి. ఇప్పటికే ఒత్తిడికి గరవుతున్న వారిని ఇది మానసికంగా మరింత కుంగదీస్తుంది. పైగా ప్రభుత్వపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, టెట్ అర్హత కోసం పరీక్ష రాసే నిరుద్యోగులకు ఒకే విధమైన సిలబస్ ఉండనుంది. విద్యాబోధనకు సంబంధించి ఇప్పటికే పలుమార్లు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మళ్లీ మొదటికే రావాలి. టీచర్లుగా పనిచేస్తున్న వారికి కేవలం వారు బోధించే సబ్జెక్ట్‌లపై పట్టు ఉంటుంది. కొత్త సిలబస్‌తో టెట్ అర్హత సాధించడమంటే కష్టతరం కాదా? అందుకే పాతికేళ్లకు పైగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు ‘మేం ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొవాలా?’ అని ప్రశ్నించడం కూడా సబబే అనిపిస్తుంది. అనారోగ్య సమస్యలతో బాధపడేవారు, వయసు మీదపడిన వారు కంప్యూటర్ ముందు కూర్చొని ఆన్‌లైన్‌లో పరీక్ష రాయడం సాధ్యమయ్యే పనేనా? ఇంతమాత్రం కూడా కేంద్రం ఆలోచించకపోవడం శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. కానీ, టెట్ నోటిఫికేషన్ వేసి దరఖాస్తులు కోరడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన పెరిగింది. కొత్తగా పోటీపడే అభ్యర్థులకు టెట్ అవసరమే. కానీ, ఉపాధ్యాయుల్లో నెలకొన్న భయాందోళనల్ని దూరం చేయాలంటే కేంద్రం చొరవ చూపాలి. తక్షణమే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి. విద్యాహక్కు చట్టం అమలుకు పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి కాకుండా సవరణ ఉత్తర్వులు పొందాలి. ఉపాధ్యాయ అర్హత పరీక్షను ప్రాస్పెక్టివ్‌గా అమలు చేసే విధంగా పార్లమెంటులో విద్యాహక్కుచట్టం సెక్షన్ 23ను సవరించాలి. టెట్ సిలబస్‌ను, అర్హత మార్కులను సవరించి టెట్‌ను ఈ రెండేండ్లలో వీలైనన్ని ఎక్కువసార్లు నిర్వహించాలి. లేదా ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్‌ను నిర్వహించాలి. ఒక ఉపాధ్యాయునికి బోధనా అనుభవం కన్నా గొప్ప అర్హతేమీ ఉండదు. దాన్ని టెట్ ద్వారా కొలవాలనుకోవడం సరికాదు. సుప్రీం తీర్పును గౌరవించడం సర్కారు బాధ్యత. అలాగే ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడటం కూడా సర్కారుదే బాధ్యత. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించే విధానాల్ని అనుసరించాలి. లేదంటే టెట్ టెన్షన్ తగ్గదు.

## పేపర్ లీకేజీకి చెక్.. స్కాన్ చేస్తే తెలిసిపోతుంది!

తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24,2025

ఇంటర్ పబ్లిక్ పరీక్షల క్వశ్చన్ పేపర్లకు బోర్డు జీ పీ ఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనుంది. ప్రింటింగ్ నుంచి ఎగ్జామ్ సెంటర్ వరకు పేపర్లను చేరవేసే వాహనాలకు జిపిఆర్ఎస్ ఏర్పాటు చేయనుంది. ప్రశ్నపత్రం, బుక్ లెట్ పై ముద్రించే ప్రత్యేక కోడ్ వల్ల పేపర్ ను ఎక్కడ స్కాన్ చేసినా తెలిసిపోతుంది. నీటిలో తడిసినా పాడవని బుక్ లెట్లను ఇవ్వనున్నారు. సెకండియర్ హాల్ టికెట్ పై ఫస్టియర్ మార్కులను ప్రింట్ చేస్తారని సమాచారం.

## అలర్ట్.. సమగ్ర శిక్ష సిబ్బందికి ఇక ‘ఫేషియల్’ హాజరు.. ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24,2025**




రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో పారదర్శకత పెంచే దిశగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది, వివిధ కార్యాలయాల అధికారుల కోసం ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గాను, సంబంధిత కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తి వివరాలను డిసెంబర్ 28 లోపు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ వివరాలను అటు సాఫ్ట్ కాపీ రూపంలోనూ, ఇటు హార్డ్ కాపీ రూపంలోనూ పాఠశాల విద్యాశాఖ కార్యాలయానికి పంపాలని పేర్కొంది. ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఫేషియల్ అటెండెన్స్ అమలు చేస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు క్షేత్రస్థాయి, పరిపాలనా యంత్రాంగంలో కూడా దీనిని ప్రవేశపెడుతోంది. దీనివల్ల కార్యాలయాల్లో సిబ్బంది సమయపాలన మెరుగుపడుతుందని, విధుల్లో జాప్యం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త హాజరు విధానం హైదరాబాద్, వరంగల్ ఆర్జేడీఎస్‌ఈ కార్యాలయాలు, అన్ని డైట్ కాలేజీలు, డీఈఓ కార్యాలయాలు, ఎంఈఓ కార్యాలయాల సిబ్బందికి వర్తించనుంది. వీరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది అందరూ ఈ విధానం కిందకు రానున్నారు.

## నీట్, జేఈఈలలో ముఖ గుర్తింపు విధానం!

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 24, 2025**




వచ్చే సంవత్సరం నీట్, జేఈఈ వంటి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో ముఖ గుర్తింపు విధానాన్ని ప్రవేశపెట్టాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) యోచిస్తోంది. పరీక్షకు దరఖాస్తు చేసే సమయంలో అభ్యర్థులే లైవ్ ఫొటోగ్రాఫ్ తీసుకునే ఆప్షన్‌ను కూడా ప్రవేశ పెట్టేందుకు ఏజెన్సీ చర్యలు తీసుకుంటోంది. “నీట్ – 2025 సందర్భంగా యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(యూఐడీఏఐ) కొన్ని పరీక్షా కేంద్రాల్లో ఆధార్ సాయంతో ముఖాన్ని గుర్తించే పద్ధతిని పరీక్షించింది” అని అధికార వర్గాలు తెలిపాయి. “దిల్లీలోని కొన్ని పరీక్షా కేంద్రాల్లో పీఓసీ ఆధార్ సాయంతో అభ్యర్థుల ముఖ గుర్తింపు చేపట్టారు. ఎన్ఐసీ డిజిటల్ మౌలిక సదుపాయాలకు దీన్ని అనుసంధానించారు” అని ఆ వర్గాలు వివరించాయి. వచ్చే సంవత్సరం నుంచి అన్ని ప్రధాన పరీక్షల్లో ఈ పద్ధతిని ఉపయోగించనున్నారని తెలిపారు.

## రాచకొండలో నేరాల పెరుగుదల౹ వార్షిక క్రైమ్ నివేదిక విడుదల చేసిన సీపీ సుధీర్ బాబు


**హైదరాబాద్, డిసెంబర్ 24 తెలుగు వెలుగు ప్రతినిధి:**



రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేరాల సంఖ్య గతేడాదితో పోల్చితే గణనీయంగా పెరిగింది. సీపీ సుధీర్ బాబు సోమవారం వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేశారు. 2024లో 28,626 కేసులు నమోదవగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. కిడ్నాప్ కేసులు 579, పాక్సో (%ూజుూ%) కేసులు 1,224, హత్యలు 73, అత్యాచారాలు 330గా ఉన్నాయని వివరించారు. మహిళలపై నేరాలు గతేడాదితో పోల్చితే 4 శాతం పెరిగాయని కమిషనర్ పేర్కొన్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయంపై పోలీసులు దృష్టి సారించడంతో రూ. 20 కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో మొత్తం 668 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు సీపీ వెల్లడించారు.

## హెచ్-1బీ వీసాల జారీ.. కీలక మార్పులు చేసిన అమెరికా

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24, 2025**



వాషింగ్టన్: హెచ్-1బీ వీసాల జారీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) రద్దు చేసింది. బదులుగా వెయిటేజ్ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టింది. తద్వారా ఉన్నత ఉద్యోగాలు, అధిక శ్రేణి వేతన దారులు, ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీయులకు మాత్రమే హెచ్-1బీ వీసా ఇచ్చేందుకు సిద్ధమైంది. ఫిబ్రవరి 27,2026 నుంచి ఈ కొత్త హెచ్-1బీ వీసా విధానం అమల్లోకి రానుంది.

### వీసా పరిమితి యథాతథం

అమెరికా ప్రభుత్వం ప్రకటించిన తాజా మార్పుల ప్రకారం..ప్రతి సంవత్సరం 65,000 హెచ్-1బీ వీసాలు, అమెరికాలో ఉన్నత డిగ్రీ పొందిన వారికి అదనంగా 20,000 వీసాలు యథాతథంగా కొనసాగన్నాయి. అయితే, ఈ కొత్త విధానం అమెరికన్ కార్మికులను రక్షించడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, భారతీయ ఐటీ రంగానికి తీవ్ర సవాళ్లు విసరనుంది. పెద్ద కంపెనీలు లాభపడతాయి, కానీ స్టార్టప్‌లు, తక్కువ వేతన ఆఫర్లు ఇచ్చే సంస్థలు వెనుకబడే అవకాశం ఉందని ఇమ్మిగ్రేషన్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### హెచ్-1బీ వీసాల జారీకి కీలక మార్పులు

హెచ్-1బీ వీసాల జారీకి అమెరికా కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం విదేశీ సాంకేతిక నిపుణులందరికీ సమాన అవకాశాలిచ్చే లాటరీ పద్ధతిని పూర్తిగా మార్చింది. మొత్తం 85వేల హెచ్-1బీ వీసాల జారీకి నాలుగు నాలుగు కేటగిరీల్లో లాటరీ తీసే పద్ధతి ఉండేది. ఇందులో అత్యధిక వేతనం కలిగినవారికి లెవల్ 4 కేటగిరిగా పరిగణింపు. వేతనాన్ని బట్టి లెవల్-1, లెవల్-2, లెవల్-3 కేటగిరి ఉండగా.. లెవల్-4 అర్హత సాధించిన వారికి ఈ ఏడాదిలో నాలుగు సార్లు లాటరీకి అవకాశం. లెవల్-3 అర్హత సాధించిన వారికి మూడుసార్లు, లెవల్-2 అర్హత సాధించిన వారికి 2 సార్లు లాటరీకి ఛాన్స్, ఎంట్రీలెవల్ ఉద్యోగులకు ఒక్కసారి మాత్రమే లాటరీకి ఛాన్స్. ఇచ్చేది. తాజాగా, ఆ లాటరీ సిస్టంను తొలగించింది. బదులుగా వెయిటేజీ సిస్టమ్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. వాటి ఆధారంగా హెచ్-1బీ వీసాల జారీ ఉంటుంది.

## సర్పంచుల్లో 86.4% ఎస్సీ, ఎస్టీ, బీసీలే

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24, 2025**

**– జనరల్ అభ్యర్థులు 13.6% మంది**
**– పాలకుల్లో యువతే అత్యధికం**
**– రిజర్వ్‌డ్ స్థానాల కంటే అధికంగా 166 చోట్ల మహిళల విజయం**

| సర్పంచుల్లో.. | |
|---|---|
| నిరక్షరాస్యులు: | 31% |
| డిగ్రీలోపు చదివినవారు: | 54% |
| గ్రాడ్యుయేట్లు: | 12% |
| పోస్టు గ్రాడ్యుయేట్లు: | 3% |

రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నికల్లో 86.4% మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వారే విజయం సాధించారని, 13.6% మంది అన్‌రిజర్వ్‌డ్ అభ్యర్థులు గెలిచారని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. విజేతలైన 12,702 మందికిగాను 4,946(38.9%) మంది బీసీలు, 3,726(29.3%) మంది ఎస్టీలు, 2,308(18.2%) మంది ఎస్సీలు కాగా 1,722 (13.6%) మంది జనరల్ కేటగిరీ వారని ప్రకటించింది. యువతే అత్యధిక స్థానాల్లో గెలుపొందిందని వివరించింది. మొత్తం సర్పంచుల్లో 50.3% మంది పురుషులు కాగా, 49.7% మంది మహిళలు ఉన్నారని.. తమకు రిజర్వ్ అయిన వాటి కంటే అధికంగా 166 స్థానాల్లో మహిళలు గెలిచినట్లు పేర్కొంది.

### పంచాయతీ ఎన్నికల చిత్రం ఇలా...

రాష్ట్రంలో 12,728 పంచాయతీలుండగా 11,497 స్థానాలకు పోలింగ్ జరిగింది. 1,205 ఏకగ్రీవమయ్యాయి. 21 చోట్ల ఎవరూ నామినేషన్లు వేయలేదు. ఐదుచోట్ల ఎన్నికలపై కోర్టు స్టే విధించింది. మొత్తం 85.30% పోలింగ్ జరగ్గా.. ఒక్కచోట కూడా రీపోలింగ్ జరగలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 92.33% పోలింగ్ నమోదైంది. సంఖ్యాపరంగా నల్గొండ జిల్లాలో అత్యధికంగా 9.02 లక్షలకుపైగా ఓట్లు పోల్ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటు మెజార్టీ 112 ఓట్లు కాగా, 288 చోట్ల అభ్యర్థులు 5 కంటే తక్కువ ఓట్ల తేడాతో విజయం సాధించారు. 4,500 కంటే ఎక్కువ పంచాయతీల్లో 100 ఓట్ల కన్నా తక్కువ తేడాతో అభ్యర్థులు గెలిచారు. చెల్లని ఓట్ల సగటు 22 శాతంగా ఉంది. ఇది గెలుపు మార్జిన్ కంటే ఎక్కువ. అనేక స్థానాల్లో చెల్లని ఓట్లు ఫలితాలను ప్రభావితం చేశాయి. ఎన్నికల ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంలో కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.

### సగటు వయసు 41.5 ఏళ్లు

విజేతల సగటు వయసు 41.5 సంవత్సరాలు. అత్యంత పిన్న వయసు 21 కాగా అత్యధికం 95. ఇక 18 నుంచి 29 ఏళ్ల సర్పంచులు 1,100 మందికి పైగా ఉండగాబీ 30–39 ఏళ్ల వారు 4,305బీ 40–49 ఏళ్ల వారు 3,764బీ 50–59 ఏళ్ల వారు 1700 మందికి పైగా ఉండగా 60 ఏళ్లు దాటిన వారు 600 మందికి పైగా ఉన్నారు.

విజేతల్లో 1,441 మంది గృహిణులు, 270 మంది వ్యాపారులు, 60 మంది ప్రైవేటు ఉద్యోగులు, 30 మంది వృత్తి నిపుణులు, 20 మంది విశ్రాంత ఉద్యోగులు, 10 మంది విద్యార్థులు, మిగిలిన సర్పంచులు ఇతర వృత్తుల వారు.

### అభ్యర్థుల వ్యయాలపై నివేదికకు ఆదేశం

సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులందరి ఖర్చుల వివరాలపై వెంటనే నివేదికలు రూపొందించి ఇవ్వాలని వ్యయ పరిశీలకులను రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరంద్ ఆదేశించారు. మంగళవారం ఆయన వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. నివేదికలను సంబంధిత మండల పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులకు అందజేయాలని సూచించారు.

## పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు ౹డీజీపీ శివధర్ రెడ్డి

**హైదరాబాద్ , తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 24:**



పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దులిడీజీపీ శివధర్ రెడ్డిలి హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 24 తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో (కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి) పోలీసులు తలదూర్చకూడదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. “గీత దాటితే వేటు తప్పదు” అనే సూక్తి గుర్తుచేస్తూ, పోలీసు స్టేషన్లను పంచాయితీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు సెటిల్ చేస్తే ఎవరైనా (హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ) బాధ్యుడవుతారని హెచ్చరించారు. “సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టి సారించి, పోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు/పంచాయితీలకు మళ్లించాలి” అని పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై తక్షణమే వేటు (కఠిన చర్యలు) పడుతుంది. ఎస్పీలు, సీపీలు, హోం గార్డులు ఎవరూ మినహాయింపు లేదు.” అని తెలిపారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్టను, సమాజంలో శాంతిని కల్పించాలి” అని కోరారు

# ముఖ గుర్తింపుతో పెరిగిన హాజరు శాతం

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24, 2025**

**– ప్రతి రోజు పిల్లల సమాచారం తల్లిదండ్రులకు చేరవేత**
**– హెచ్ఎంఆర్ఎస్‌తో బోధన, బోధనేతర సిబ్బందికి అన్ని సేవలు**

మీ పిల్లలు చాలా రోజుల నుంచి కాలేజీకి రెగ్యులర్‌గా రావడం లేదని లెక్చరర్లు చెబితే తల్లిదండ్రులు ఆశ్చర్యపోయే పరిస్థితి ప్రస్తుతం లేదు. ప్రతి రోజు ఇంటి నుంచి కాలేజీకంటూ వెళ్లి బయట తిరుగుతున్నారా? లేదా కాలేజీకి క్రమం తప్పకుండా వెళుతున్నారా? అనే విషయాన్ని తల్లిదండ్రులు ఇంటి నుంచే తెలుసుకుంటున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ గుర్తింపు (ఫేసియల్ రెకగ్నైజేషన్ సిస్టమ్) హాజరు తీసుకురావడంతో ఈ ఏడాది కాలేజీలకు రెగ్యులర్‌గా వస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్ తెచ్చిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. పకడ్బందీగా ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణ, బోధన, బోధనేతర సిబ్బందికి అవసరమైన పాలనాపరమైన సేవలను సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఇతర శాఖలు సైతం ఇలాంటి మార్పుల దిశగా ముందుకెళ్లేందుకు యోచిస్తున్నాయి.

రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ముఖ గుర్తింపును (ఫేషియల్ రిక్గ్నైజేషన్) అమలు చేస్తున్నారు. దీంతో ఇంటి దగ్గర నుంచి కళాశాలకు బయలుదేరిన విద్యార్థులు నేరుగా కళాశాలలకే వస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ముఖ గుర్తింపు దాని ఆధారంగా కళాశాల నుంచి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు వెళుతున్న సందేశం.. ఒక వేళ విద్యార్థి కళాశాలకు రాకపోతే ఆ సమాచారం తెలుగు/ఇంగ్లిషు భాషల్లో తల్లిదండ్రులకు వెళుతోంది. దాంతో తల్లిదండ్రులు తమ పిల్లలు కళాశాలకు వెళ్లింది? లేనిది? వెంటనే తెలుసుకోగలుగుతున్నారు. తాము కళాశాలకు వెళ్లేది, లేనిది పేరెంట్స్‌కు తెలుస్తుండటంతో కాలేజీ నుంచి బయటికి వెళ్లే విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో 1,47,465 మంది విద్యార్థులున్నారు. వీరిలో ప్రతి రోజు 90 శాతానికి మంది కళాశాలలకు హాజరవుతున్నారు. విద్యార్థుల మాదిరే అన్ని కళాశాలలు, కార్యాలయాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది హాజరును ముఖ గుర్తింపు తీసుకుంటున్నారు. దీంతో ఉద్యోగుల హాజరుశాతం మెరుగుపడడంతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నట్టు అధికారులు గుర్తించారు.




ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్, సహకార, కేజీబీవీ, సంక్షేమ గురుకులాల పరిధిలోని కళాశాలల్లో గతంలో ప్రాక్టికల్స్ నిర్వహణ నామమాత్రంగా సాగేది. కానీ వాటిని కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రాక్టికల్స్‌లో పాల్గొనకపోతే విద్యార్థులకు ఆయా అంశాల్లో జ్ఞానం కొరవడి అది ఉన్నత చదువుల సమయంలో ఇబ్బందికరంగా మారుతుందనే విషయం సీఎం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో అన్ని కళాశాలల్లో ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఫైనల్ ఎగ్జామినేషన్ సమయంలోనూ ప్రాక్టికల్స్ విషయంలో ఏమాత్రం అలసత్వం చేయకూడదని సీఎం స్పష్టం చేశారు. ప్రాక్టికల్స్ నిర్వహణలో తీసుకువచ్చిన ఈ మార్పులతో రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని 10 లక్షలకుపైగా ఇంటర్ విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతోంది.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ గతంలో ఓ ప్రహసనంగా ఉండేది. పరీక్ష పేపర్ల తయారీ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూంకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్లకు అక్కడి నుంచి కళాశాలలకు తరలించేవారు. ఈ క్రమంలో సరైన ఏర్పాట్లు లేకపోవడంతో పలుమార్లు లీకేజీల సమస్య ఉండేది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోయేవారు. ఇప్పుడు తయారీ కేంద్రం నుంచి పరీక్ష నిర్వహణ కేంద్రం వరకు ప్రతి దశలో తరలింపునకు సంబంధించి వాహనానికి జీపీఆర్ఎస్ ఏర్పాటు చేసి దానిని మానిటరింగ్ చేస్తారు. అలాగే విద్యార్థులకు ఇచ్చే పరీక్ష పేపర్, బుక్‌లెట్‌పై కోడ్ ఏర్పాటు చేస్తారు. దీంతో ఏ దశలో ఎక్కడ అది తొలుత స్కాన్ అయింది వెంటనే తెలిసిపోతుంది. నీళ్లలో పడినా తడిచిపోని బుక్‌లెట్‌ను విద్యార్థులకు ఈ దఫా ఇవ్వనున్నారు. స్టూడెంట్స్ చెల్లించిన పరీక్షా ఫీజులు ఎప్పటికప్పుడు బోర్డుకు చేరేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. ఎవరైనా విద్యార్థులు చెల్లించకపోతే సంబంధిత ప్రిన్సిపాల్ నుంచి ఆ విద్యార్థి తల్లిదండ్రులకు వెంటనే సమాచారం ఇచ్చే ఏర్పాటు చేశారు. నామినల్ రోల్స్‌ను ముందుగానే ప్రిన్సిపాల్స్ వద్దే కరెక్షన్స్ చేయించనున్నారు.

## సిబ్బంది సేవలకు హెచ్ఆర్ఎంఎస్

బోధన, బోధనేతర సిబ్బందికి హెచ్ఎంఆర్ఎస్ ద్వారా మెరుగైన సేవలు అందుతున్నాయి. సిబ్బందికి ఉండే 14 రకాల సెలవులు, వాటి వినియోగంపైనా వారికి పూర్తి అవగాహన కల్పించారు. దీంతో సెలవు మంజూరు, రద్దు కూడా ఉన్నతాధికారులకు సులభంగా మారింది. అలాగే సిబ్బందికి జారీ చేసే వివిధ రకాల నిరభ్యంతరాల పత్రాల జారీ, ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, రీయింబర్స్‌మెంట్ల, పింఛను చెల్లింపులకు సంబంధించి కళాశాలల సిబ్బంది, ప్రిన్సిపాల్, డీఐఈవో, ఆర్జేడీ నుంచి కమిషనర్ వరకు అంతా హెచ్ఆర్ఎంఎ సిబ్బందికి కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. ఫైల్ ఏ దశలో ఎవరి దగ్గర ఆగిపోయిందో ఉన్నతాధికారులకు వెంటనే తెలుస్తున్నది. తదుపరి ఏం చేయాలనే దానిపై అటు సిబ్బందికి, ఇటు ఉన్నతాధికారులకు స్పష్టత వస్తోంది. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను కూడా ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో పర్యవేక్షిస్తున్నారు. టీచింగ్ డైరీ ఆన్‌లైన్ చేశారు. ప్రతి రోజూ ప్రిన్సిపాల్స్ వాటిని పరిశీలించి అప్‌డేట్ చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని రాష్ట్ర స్థాయిలోనూ పరిశీలిస్తున్నారు.

# చెప్పేది వినిపించుకోకుండా..మధ్యలోనే “నాకు తెలుసు” అనేవాళ్లు ఎందుకు పెరుగుతున్నారు?

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24,2025**

ఈ రోజుల్లో సంభాషణలు చాలా వేగంగా జరుగుతున్నాయి. మాట పూర్తవకముందే మధ్యలోనే “నాకు తెలుసు”, “ఇది నాకు ఆల్రెడీ తెలుసు”, “మీరు చెప్పేది అర్థమైంది” అంటూ మాట కట్ చేసే మనుషులు మన చుట్టూ ఎక్కువవుతున్నారు. ఇది కేవలం మాటల అలవాటు మాత్రమే కాదు ఇది ఒక సామాజిక సమస్యగా మారుతున్న పరిస్థితి.

వినడం అనేది ఒక నైపుణ్యం. కానీ మనం దానిని చాలా తేలికగా తీసుకుంటున్నాం. చెప్పే వ్యక్తి మాట పూర్తయ్యేలోపే, మనకు అన్నీ తెలుసన్న భావనతో స్పందించడం ద్వారా, ఎదుటివారి అనుభవానికి, భావానికి, జ్ఞానానికి విలువ ఇవ్వకుండా పోతున్నాం. ఫలితంగా సంబంధాల్లో దూరం, కార్యాలయాల్లో అపార్థాలు, కుటుంబాల్లో గొడవలు పెరుగుతున్నాయి.

**ప్రయోగాత్మక సంఘటన:**

ఒక పాఠశాలలో పేరుగాంచిన ఉపాధ్యాయుడు కొత్తగా చేరిన ఉపాధ్యాయులకు తరగతి నిర్వహణపై కొన్ని సూచనలు ఇస్తున్నారు. ఆయన అనుభవం ముప్పై సంవత్సరాలు. కానీ కొత్తగా చేరిన ఒక ఉపాధ్యాయుడు మధ్యలోనే “సార్, ఇవన్నీ నాకు తెలుసు, నేను ట్రైనింగ్‌లో నేర్చుకున్నాను” అని అన్నాడు. ఆ మాట విన్న సీనియర్ ఉపాధ్యాయుడు చిరునవ్వుతో మౌనంగా ఉన్నారు. కొన్ని వారాల తర్వాత అదే కొత్త ఉపాధ్యాయుడు తరగతి నియంత్రణలో సమస్యలు ఎదుర్కొంటూ, విద్యార్థులతో అనవసర ఘర్షణల్లో చిక్కుకున్నాడు. చివరకు అతనే ఆ సీనియర్ ఉపాధ్యాయుడి వద్దకు వచ్చి సలహా కోరాడు. అప్పుడు సీనియర్ ఉపాధ్యాయుడు ఎంతో ప్రశాంతంగా “నీవు అప్పట్లో వినే అవకాశం ఇచ్చి ఉంటే, ఈ సమస్యలు ముందే తప్పించుకునే వాడివి” అన్నారు. ఆ ఒక్క వాక్యం అతడిని ఆలోచనలో పడేసింది.

ఈ సంఘటన మనకు ఒక విషయం స్పష్టంగా చెబుతుంది ు తెలుసు అనుకోవడం, నిజంగా తెలుసుకోవడం రెండూ ఒకటే కావు. వినకుండా తెలుసుకున్న జ్ఞానం ఉపరితలంగా ఉంటుందిబీ శ్రద్ధగా విన్న జ్ఞానం జీవితానికి ఉపయోగపడుతుంది.

“నాకు తెలుసు” అని మధ్యలో అనడం మన అహంకారాన్ని మాత్రమే చూపిస్తుంది. వినడం ద్వారా మనం నేర్చుకునేది కొత్త విషయాలే కాదు, మనలోని లోపాలూ, ఎదుటివారి దృష్టికోణాలూ. నిజమైన తెలివైన వ్యక్తి తనకు అన్నీ తెలుసు అనుకోడుబీ ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని తెలుసుకుంటాడు.

కాబట్టి, ఎవరో మాట్లాడుతున్నప్పుడు మధ్యలో ఆపేయకుండా, ఓపికగా వినే అలవాటు పెంచుకుందాం. మాట పూర్తయ్యాక స్పందిద్దాం. ఎందుకంటే వినడం మనను చిన్నవారిగా చేయదుబీ వినడం మనను మరింత గొప్పవారిగా మారుస్తుంది.

– వినగలగడం కూడా ఒక గొప్ప విద్యే.

# జీవోలను తక్షణం అధికారిక వెబ్‌సైట్‌లలో ఉంచాలి!

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24, 2025**

**డివిజన్ బెంచ్ ఆదేశాలను అమలు చేయాల్సిందే: హైకోర్టు**

రాష్ట్ర ప్రభుత్వం జారీచేసే అన్ని ఉత్తర్వులు (జీవోలు), నోటిఫికేషన్లు, నిబంధనలు, సర్క్యులర్లను తక్షణం ఆయా శాఖల అధికారిక వెబ్‌సైట్‌లలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



2022లో దాఖలైన ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది. జీవోలను, సర్క్యులర్లను అధికారిక వెబ్‌సైట్‌లలో ఉంచకపోవడాన్ని సవాల్ చేస్తూ సికింద్రాబాద్‌కు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూరేపల్లి నంద మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది రామవరపు చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. మంత్రిమండలిలో సభ్యులు కాని మల్లు రవి, జితేందర్‌రెడ్డి, ఆదిత్యనాథ్‌దాస్, శ్రీనివాసరాజులకు కేబినెట్ హోదాను కల్పిస్తూ జారీచేసిన జీవోలు అధికారిక వెబ్‌సైట్‌లలో కనిపించలేదన్నారు. 2023 డిసెంబరు నుంచి 2025 జనవరి దాకా 19,064 జీవోలు జారీచేయగా కేవలం 3,290 మాత్రమే అందుబాటులో ఉన్నాయని, మిగిలిన 15,774 జీవోలు కనిపించడం లేదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి డివిజన్ బెంచ్ ఆదేశాలను అమలు చేయాల్సిందేనని, తక్షణం జీవోలను, ఇతర సర్క్యులర్లను అధికారిక వెబ్‌సైట్‌లలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను ముగించారు.

# ఉద్యోగుల సమస్యలపై స్పెషల్ ఫోకస్.. సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 24,2025**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఇవాళ(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు.

**పూర్తి వివరాలు ఇవ్వాలి..**

ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హెూచ్‌వోడీలు వెరిఫై చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఈ ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె



భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**ఆ పాలసీ లేకపోవడంతో సమస్యలు..**

‘ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయి. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. రాష్ట్రాన్ని క్యూర్ , ప్యూర్ , రేర్ గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం’ అని వ్యాఖ్యానించారు సీఎం రేవంత్‌రెడ్డి.


**అధికారుల సహకారం ఉండాలి..**

ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా అధికారుల సహకారం ఉండాలి. అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి. ప్రతీ నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్ సమీక్షిస్తారు. కార్యదర్శులు సీఎస్‌కు ప్రతీ నెల రిపోర్ట్ సమర్పించాలి. ప్రతీ మూడు నెలలకు ఒకసారి మీ పనితీరుపై నేనే స్వయంగా సమీక్షిస్తా. ఆయా శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావు. అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయడం అత్యంత కీలకం. తెలంగాణ అభివృద్ధి విషయంలో శాఖల మధ్య సమన్వయం చేసుకునేందుకు ఒక మెకానిజం ఏర్పాటు చేసుకోవాలి’ అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# సర్పంచ్ మొదటి తీర్మానం.. రూపాయికే అంత్యక్రియలు!

**గంగాధర: తెలుగు వెలుగు రిపోర్టర్ డిసెంబర్ 24:**

బాధ్యతలు చేపట్టిన తొలిరోజే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే కేవలం ఒక్క రూపాయికే దహన సంస్కరణలు నిర్వహించేలా తొలి పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ వినూత్న పథకంతో



బూరుగుపల్లి జిల్లాలోనే ప్రత్యేకంగా నిలిచింది. పరిమిత వనరులున్నా పేదలకు అండగా నిలవాలనే సర్పంచ్ సంకల్పంపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి.

# మేడారం జాతరకు రాష్ట్రపతికి ఆహ్వానం

**మేడారం, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 24:**

వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజులపాటు మేడారం జాతర జరగనుంది. ఈ జాతరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును



ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శీతాకాల విడిది కోసం ముర్ము ప్రస్తుతం హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఉన్న విషయం తెలిసిందే. ఇవాళ మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి జాతరకు ఆహ్వానించనున్నారు. మరోవైపు మేడారం గద్దెల పనులు చకచకా జరుగుతున్నాయి.

# అక్రమ ఆస్తులు.. డీటీసీ కిషన్ నాయక్కు 14 రోజుల రిమాండ్

**ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అక్రమ ఆస్తులు.. డీటీసీ కిషన్ నాయక్కు 14 రోజుల రిమాండ్**

**హైదరాబాద్ ,తెలుగు వెలుగు క్రైమ్ రిపోర్టర్ ,డిసెంబర్ 24**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మహబూబ్ నగర్ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్కు ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను ఇవాళ తెల్లవారుజామున చంచల్ గూడా జైలుకు తరలించారు. మంగళవారం హైదరాబాద్, నిజామాబాద్, నారాయణఖేడ్లలో ఆయన బంధువులు,



సన్నిహితుల నివాసాలతో పాటు పలు చోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు.

ఈ మేరకు కిషన్ నాయక్ స్థిర, చర ఆస్తుల విలువ 400 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. మహబూబ్నగర్ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్కు ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను ఇవాళ తెల్లవారుజామున చంచల్ గూడా జైలుకు తరలించారు. మంగళవారం హైదరాబాద్, నిజామాబాద్, నారాయణఖేడ్లలో ఆయన బంధువులు, సన్నిహితుల నివాసాలతో పాటు పలు చోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ మేరకు కిషన్ నాయక్ స్థిర, చర ఆస్తుల విలువ 400 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456